Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 148 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 06-06-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

## రఫెల్ బాడీ..

# ఇక్కడే తయారీ

- టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్, రఫెల్ మాతృసంస్థ డసో మధ్య ఒప్పందం
- హైదరాబాద్‌లో అత్యాధునిక తయారీ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకారం
- ఏడాదికి రెండు ఫ్యూజ్‌లేజ్‌ల తయారీ
- ఫ్రాన్స్ వెలుపల రఫెల్ విడిభాగాల తయారీ ఇదే తొలిసారి

హైదరాబాద్: ఆపరేషన్ సిందూర్ త ర్వా త భారత డిఫెన్స్ రంగంలో పెద్ద మార్పులు వస్తున్నా యి. ఇప్పటికే అనేక దేశాల నుంచి ఇండియన్ డిఫెన్స్ సంస్థలకు ఆర్డర్లు వస్తుండగా రఫెల్ యుద్ధ విమానాల తయారీ సంస్థ డసో ఏవియేషన్ హైదరాబాద్ కేంద్రంగా ఉత్పత్తి కేం ద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలోనే భారత వైమానిక దళంలో కీలకంగా వ్యవహారిస్తు న్న రఫేల్ యుద్ధవిమానాల తయారీకి సంబంధించి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్, ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్ సంస్థల మధ్య కీలక ఒప్పందం కుదిరిం ది. రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన ప్రధాన భాగాలు హైదరాబాద్‌లో తయారు చేయాలని ఈ రెండు సంస్థలు ఒప్పందానికి వచ్చాయి. రఫేల్ ఎయిర్ క్రాఫ్ట్ విడిభాగాలు ఫ్రాన్స్‌కు వెలుపల తయారు కావడం ఇదే మొదటిసారి. ఏరోస్పేస్ రంగంలో భారత్ గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని చెప్పడానికి తాజా ఒప్పందమే ఓ ఉదాహరణగా చెప్పవచ్చు. భారత అమ్ములపొదిలో చేరిన రఫేల్ యుద్ధ విమానాలు ఎంత శక్తివంతమైనవో మనందరికీ తెలిసిందే. మరికొన్ని రఫేల్స్ ఫ్రాన్స్ నుంచి అందాల్సి ఉంది. అయితే, తాజాగా మేక్ ఇన్ ఇండియాలో తాము కూడా భాగస్వామి గా కావాలని నిర్ణయించిన డసో ఏవియేషన్స్ సంస్థ టాటా అడ్వానస్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ తో ఈ ఒప్పందం కుదుర్చుకుంది.



దీని కింద హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటీలో కంపెనీ రఫెల్ యుద్ధ విమానాల 'ఫ్యూజ్‌లేజ్'ల (విమానం ప్రధాన బాడీ) తయారీకి ముందుకొచ్చింది. మ్నె ద టి సారిగా డసో ఏవియేషన్ రఫెల్ యుద్ధ విమానాల 'ఫ్యూజ్‌లేజ్'లను ఫ్రాన్స్ బయట తయారు చేయాలనుకోవటం ఇదే తొలిసారి కావటం గమనార్హం. టాటాలతో జరిగిన ఒప్పందం ప్రకారం టాటా అడ్వానస్డ్ అత్యాధునిక ఉత్పత్తి కర్మాగారాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. ఇక్కడ రఫెల్ యుద్ధ విమానాలకు సంబంధించిన కీలకమై న స్ట్రక్చరల్ భాగాలను తయారు చేయనున్నారు. ప్రధానం గా యుద్ధ విమానానికి సంబంధించిన బాడీ మధ్య భాగం, వెనుక భాగం, ముందు భాగం హైదరాబాద్‌లో నిర్మిస్తారు. 2028 నాటికి ఈ అసెంబ్లింగ్ లైన్ అందుబాటులోకి వ స్తుందని డసాల్ట్ ప్రకటించింది. దీని నుంచి నెలకు రెండు 'ఫ్యూజ్‌లేజ్'లను డెలివరీ చేసే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే టాటాలు బోయింగ్ విమానాలకు సంబంధించిన బాడీలను హైదరాబాద్ ఫెసిలిటీలో తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుత పరిణామాలు భారత ఏరోస్పేస్ రంగంలో కొత్త చరిత్రకు ప్రారంభమని టాటా అడ్వానస్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ అధికారులు పేర్కొంటున్నారు. పైగా టాటా సంస్థలకు ప్రపంచ వ్యాప్తంగా నమ్మకాన్ని పెంచుతోందని వారంటున్నారు. ప్రస్తుతం భారత వైమానిక దళంలో 36 రఫెల్ జెట్ విమానాలు దేశ భద్రత సేవల్లో కొనసాగుతున్న తరుణంలో ఈ డీల్ రావటం విశేషం. ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుంది: సిఎండిభారత రక్షణ రంగ చరిత్రలో ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుందని టాటా అడ్వానస్డ్ సిస్టమ్స్ లిమిటెట్ సిఎండి సుకరన్ సింగ్ తెలిపారు. డసో ఏవియేషన్ సంస్థతో చేసుకున్న ఈ ఒప్పందం టాటా అడ్వానస్డ్ సిస్టమ్స్ సామర్థ్యాలను గుర్తు చేస్తుందన్నారు. భారతదేశ వైమానిక వ్యవస్థ అభివృద్ధి, పురోగతిని ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇప్పటికే టాటా అడ్వానస్డ్ సిస్టమ్స్ ఎయిర్ బస్, బో యింగ్ కంపెనీల విడి భాగాలు తయారు చేస్తోంది. మరోవైపు యుద్ధ విమానాల తయారీ దిశగా హైదరాబాద్ పరిశ్రమలు ముందడుగు వే శాయి. తేజస్ మార్క్-1ఏలో 5 భాగాలు ఉంటే అందులో మధ్య భాగా న్ని హైదరాబాద్‌లోని వెమ్ టెక్నాలజీస్ డెవలప్ చేసింది. ప్రస్తుతం మ రింత అధునాతన తేజస్ మార్క్-1ఏ కి మధ్య భాగాన్ని సిద్ధం చేశారు. మొదటి ఉత్పత్తిని మే 30న హెచ్ఏఎల్క్ అందజేశారు.



# ఉద్యోగుల డీఏ పెంపు

- రోడ్ల అభివృద్ధి,
- మెట్రో విస్తరణకు భారీ నిధుల కేటాయింపు

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పదవీవిరమించిన ఉద్యోగులకు శు భవార్త. ఈరోజు జరిగిన కేబినెట్ మీటింగ్ లో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాల నేపథ్యంలో ఉద్యోగులకు రెండు విడతల డీఏ (డియర్‌నెస్ అలౌయెన్స్) పెంపును మంజూరు చేసింది. ఇదే కాక, రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసింది. దాంతో, హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2%దీ%కు కూడా ఆమోదం తెలిపింది.రెండు విడతల డీఏ పెంపు %-% బకాయిలు 28 ఇన్స్టాల్మెంట్ లో చెల్లింపురాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పదవీవిరమించిన ఉద్యోగులకు రెండు డీఏ (డియర్‌నెస్ అలౌయెన్స్) పెంపులను మంజూరు చేసింది. ఈ పెంపుల్లో ఒకటి తక్షణమే అమల్లోకి రానుండగా.. రెండవ డీఏ పెంపు వచ్చే ఏడాది ఏప్రిల్‌లో అమలు చేయనున్నారు. 2023 జనవరి 1 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను 28 వాయిదాలలో చెల్లించనున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన, ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల వివరాలు క్యాబినెట్‌కి తెలియజేశారు. ఉద్యోగుల 57 డిమాండ్లను మే 6న ఏర్పాటైన అధికారుల కమిటీ సమీక్షించి నివేదిక సమర్పించింది. వాటిలో

మిగతా 2లో



# నేలకొరిగిన మరో అగ్రనేత

- ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతి ఆయన పూర్తి పేరు తెంటు
- లక్ష్మీనరసింహాచలం స్వస్థలం ఏలూరు జిల్లా ప్రగడవరం 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర
- 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో పాల్గొన్న సుధాకర్

2లో

# రెండు డిఏలకు ఓకే



**హైదరాబాద్ :** రెండు డిఏలను ఉ ద్యోగులకు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించిందని, ఒక డిఏను ఇప్పుడు మరో డిఏను ఆరునెలల తరువా త చెల్లించాలని నిర్ణయించినట్టు ఉద్యోగుల డిమాండ్‌లపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం గురువారం సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై ఆర్థికభారం పడకుండా ఉద్యోగుల డిమాండ్‌లపై సానుకూల నిర్ణయాలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఇందులో ప్రధానంగా డిఏల చెల్లింపులతో పాటు ఉద్యోగుల ఆరోగ్య సమస్యలపై ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన ట్టు ఆయన పేర్కొన్నారు. ఈ ట్రస్టుకు సిఎస్ చైర్మన్‌గా ఉంటారని ఆయన తెలిపారు. ప్రతి ఉద్యోగికి హెల్త్‌కా ర్డు ఇవ్వాలని దానికి సంబంధించి ప్రతినెలా రూ. 500లు చెల్లించడంతో పాటు దానికితోడు ప్రభుత్వం కూడా అంతే మొత్తాన్ని వాటాగా చెల్లిస్తుందని ఆయ న తెలిపారు. అలాగే, ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు సంబంధించి ఇకనుంచి ప్రతినెలా రూ.700 కోట్లకు

మిగతా 2లో



2లో

మంత్రివర్గ సమావేశానికి ముందు కళ్లు తిరిగి పడిపోయిన -మంత్రి కొండా

## బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారుచౌకగా కట్టబెడుతున్న సిఎం: హరీష్ రావు



2లో



# అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణ

**స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీలు స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క**

హైదరాబాద్ : బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చే స్తామని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీ లు పనిచేస్తాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన మేధోమథన సదస్సు ముగింపు సభలో గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు ఈ సదస్సు ప్రాణం పోసిందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమం కో సం నిపుణులతో

మిగతా 2లో

# రెండు డిఏలకు ఓకే

తగ్గకుండా చెల్లించాలని కూడా కేబినెట్ నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. వివిధ హెచ్ఓడిల్లో పనిచేసే ఉద్యోగులకు సచివాలయంలో 12.5 శాతం కోటాను అమలు చేయాలని ఉద్యోగుల చేసిన డిమాండ్‌కు మంత్రివర్గం సానుకూలత వ్యక్తం చేసినట్టు ఆ యన తెలిపారు. ఉద్యోగి మెడికల్ ఇన్‌వాల్‌డేషన్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, రిటైర్ అయిన వారిని మళ్లీ రిక్రూట్‌మెంట్ చేయకూడదని ఉద్యోగ సంఘాలు చేసిన డిమాండ్‌కు కేబినెట్ అంగీకరించిందని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల పనితీరును బట్టి వాటికి గ్రేడింగ్ ఇవ్వాలని నిర్ణయించినట్టు ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించి డిపిసిలను రెగ్యులర్‌గా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన ఉద్యోగులను ఎన్నికలు ముగియగానే తిరిగి వారి యధాస్థానాలకు పంపించాలని నిర్ణయించామని ఆయన పేర్కొన్నారు. జిల్లా పరిషత్‌లో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకా లు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చామని దీంతోపాటు నర్సింగ్ డైరెక్టర్ కావాలని ఉద్యోగ సంఘాలు అడిగారని దానిని కూడా ఆమోదించినట్టుగా ఆయన తెలిపారు. అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ వారి యధాస్థానాలకు పంపించాలని నిర్ణయించామని ఆయన పేర్కొన్నారు. జిల్లా పరిషత్‌లో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చామని దీంతోపాటు నర్సింగ్ డైరెక్టర్ కావాలని ఉద్యోగ సంఘాలు అడిగారని దానిని కూడా ఆమోదించినట్టుగా ఆయన తెలిపారు. అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్‌ను రూ. 2 లక్షలకు పెంచాలని నిర్ణయించామని, అద్దె వాహనాలకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించడంతో పాటు వాటి అద్దెను ఖరారు చేయబోతున్నామని ఆయన తెలిపారు. జిఓ 317ను పునః పరిశీలిస్తామని డిప్యూటీ సిఎం పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెంలో ఏర్పాటు చేయబోమే ఎర్త్ సైన్సెస్ యూనివర్శిటీకి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని నిర్ణయించినట్టు కేబినెట్ నిర్ణయించిందని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ప్రమాద బీమా అమలు కోసం రూ. 38.5 కోట్లను స్త్రీనిధికి కేటాయించాలని కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఆయన తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం చెల్లించకుండా నేరుగా స్త్రీనిధి ద్వారా 385 బాధిత కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం అందించాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని రోడ్లను అభివృద్ధి చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందని ఆయన తెలిపారు. హ్యామ్ విధానంలో అన్ని నియోజకవర్గాల్లో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. పంచాయతీ రాజ్ రోడ్లకు రూ. 16,780 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్లకు రూ. 16,414 కోట్లుపంచాయతీరాజ్ శాఖ పరిధిలో 7,947 కిలోమీటర్లు, ఆర్ అండ్ బి పరిధిలో 5,190 కిలోమీటర్లు మొత్తంగా 13,037 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ రోడ్లకు రూ. 16,780 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్లకు రూ. 16,414 కోట్లు ఖర్చు చేయబోతున్నామన్నారు.

ఈ విధానంలో చేపట్టే రోడ్ల నిర్వహణ బాధ్యత 15 సంవత్సరాల పాటు వాటిని చేపట్టిన ఏజెన్సీలపైనే ఉంటుందని ఆయన తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం ఒక యూనిట్‌గా ఉమ్మడి జిల్లాల వారీగా ఒక్కో ప్యాకేజీగా విభజించి అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్టు కింద 86.1 కిలోమీటర్‌కు రూ. 19,579 కోట్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాయింట్ వెంచర్‌గా చేపట్టాలని కేబినెట్ నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఇందులో కారిడార్ 1లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్‌సిటీ వరకు 39.6 కి.మీలు, కారిడార్ 2 కింద జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి మేడ్చల్ వరకు 24.5 కి.మీలు, కారిడార్ 3 కింద జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కి.మీల నిర్మాణం చేపట్టబోతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# ఉద్యోగుల డీఏ పెంపు

పలు డిమాండ్లను ఆమోదించగా, మిగతావాటిపై మరింత సమీక్షకు తీర్మానం చేయడం జరిగింది. ఉద్యోగుల బకాయిలు చెల్లింపును వ్యవస్థబద్ధంగా అమలు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రతి నెలా రూ. 700 కోట్ల చొప్పున బకాయిలు చెల్లింపులు జరపనుంది. ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేకంగా హెల్త్ కేర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో అధికారులు, సంఘ ప్రతినిధులు ట్రస్టీలుగా ఉంటారు. ఈ ట్రస్ట్ ద్వారా ఆరోగ్య కార్డులు జారీ చేయనున్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్‌లో డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే, రాష్ట్ర స్థాయి వైద్య అంగవైకల్య కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్, ఇతర ఉద్యోగ సంఘాలకు గుర్తింపు ఇవ్వనున్నారు. %+ూ% 317 పరిధిలో కొత్త కేటగిరీలను చేర్చనున్నారు. ఖమ్మం జిల్లాకొత్తగూడెంలో ఉన్న తెలంగాణ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి భారత మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ పేరును పెట్టనున్నారు. హైబ్రిడ్ అన్యుయిటీ మోడల్ (%నాVీ%) ద్వారా 13,137 కి.మీ రోడ్ల అభివృద్ధి చేయనున్నారు. ఇందులో 7,947 కి.మీ పంచాయతీరాజ్ రోడ్లకు రూ. 16,780 కోట్లు, 5,190 కి.మీ ఆర్%ఓ%బి రోడ్లకు రూ. 16,414 కోట్లు ఖర్చు చేయనున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాలు లేదా గత జిల్లాల ఆధారంగా రోడ్ ప్యాకేజీలు రూపొందించనున్నారు. నిర్మాణానికి రెండు సంవత్సరాలు, నిర్వహణకు 15 సంవత్సరాల పాటు బాధ్యత వహించాల్సి ఉంటుంది

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2బీ% విస్తరణకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇది మొత్తం 86.1 కి.మీ పొడవున సాగనుంది. ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ. 19,579 కోట్లు ఉండగా, కేంద్ర%-%రాష్ట్ర భాగస్వామ్యంతో ఈ మెట్రో విస్తరణను చేపట్టనున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన తెలంగాణ సీఎంవో కార్యాలయం ద్వారా ఒక సందేశం విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే అదే మనలను కాపాడుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది పర్యావరణ దినోత్సవ ప్రధానాంశమైన ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణకు కట్టుబడి ఉండామని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించే ప్రతిజ్ఞ తీసుకుందామని పిలుపునిచ్చారు. సహజ వనరుల సంపదను రాబోయే తరాలకు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ దృక్పథమని పేర్కొన్నారు. చెట్లను పెంచి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి.. మన ఆరోగ్యమే కాదు, మన భవిష్యత్ తరాల సంపూర్ణ ఆరోగ్యానికి పునాదులు వేద్దాం.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దాం.. అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కాగా, వర్షాకాలం మొదలవుతున్న నేపథ్యంలో కొత్తగా చెట్లు నాటే వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది మరింత పెద్ద ఎత్తున వన మహోత్సవం చేపట్టబోతున్నారు.

# నేలకొరిగిన మరో అగ్రనేత

మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ అగ్రనేత, కేంద్రకమిటీ సభ్యుడు సుధాకర్ అలియాస్ సింహాచలం గౌతమ్ గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెల రోజులలోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తెంటు సింహాచలం మృతి చెందారు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి, బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 35 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రూపాయల రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి టైగర్ రిజర్వ్ మావోయిస్టు సీనియర్ లీడర్లు ఉన్నట్లు భద్రతా దళాలకు నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందడంతో బీజాపూర్ జిల్లాకు చెందిన డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్, ఎస్‌టిఎఫ్, కోబ్రా దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజాము దళాలు- మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం.

**ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించిన బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేందర్ యాదవ్**

బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించారు. సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటనను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆరునెల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీకి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం.

# బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారుచౌకగా కట్టబెడుతున్న సిఎం: హరీష్ రావు



తనకు నచ్చిన బడాబాబుల కోసం 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ భూములను బలవంతంగా సేకరించే బాధ్యతను సిఎం భుజాన వేసుకోవడంతో రైతులపై తరచూ ప్రైవేటు వ్యక్తులు, పోలీసులు లాఠీలు ప్రయోగిస్తున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు మండిపడ్డారు. జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ బౌన్సర్లతో పాటు పోలీసులు కూడా రైతులపై విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషం అని పేర్కొన్నారు. పాలమూరు బిడ్డను అని పదేపదే చెప్పుకునే రేవంత్ రెడ్డి తన జిల్లాలోనే ఘటన జరిగి 24 గంటలు అవుతున్నా స్పందించరా..? అని ప్రశ్నించారు. పోలీసులు 12 గ్రామాల రైతులను కొట్టి, 40 మందిపై కేసులు పెట్టి, 12 మంది రిమాండ్‌కి పంపించడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను కొట్టించిన ఇథనాల్ ఫ్యాక్టరీ యజమానిపై కానీ, బౌన్సర్లపై కానీ ఎందుకు కేసులు పెటలేదో చెప్పాలని రేవంత్ సర్కారుని ప్రశ్నిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగాయని మండిపడ్డారు. లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకించిన లంబాడా రైతులకు బేడీలు వేసిన ఘటనపై కేంద్ర మానవ హక్కుల సంఘం, ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ తప్పుబట్టినా బుద్ధి రాలేదని చెప్పారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో కూడా ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతిరేకించిన రైతులను కొట్టారు%ౌ% రియల్ ఎస్టేట్ దందాలు పెంచుకోవడానికి 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ విషయంలో కూడా రైతులపై కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే ఫార్మా సిటీ భూములు తిరిగిస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి తిరిగి అదే రైతులపై కేసులు పెట్టారని చెప్పారు. జహీరాబాద్ న్యాలకల్ రైతులపై విచక్షణారహితంగా దాడి చేసి అక్రమ కేసులు పెట్టించారని, సూర్యాపేట జిల్లా చిలుకూరు గ్రామం రైతులు రుణమాఫీ కాలేదని ప్రశ్నిస్తే 42 మందిపై కేసులు పెట్టి పోలీస్ జులుం చూపించారని, ధాన్యం కోతలను ప్రశ్నించినందుకు నిర్మల్ జిల్లా ఎర్వచింతలో రైతులపై కేసులు పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఎన్ని రకాలుగా రైతులను గోసపెడతావ్ అంటూ సిఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. రైతులకు, ప్రజలకు పనికి వచ్చే ఒక్క పని చేయడం లేదు కానీ, పెద్దలకు మాత్రం భూములను కట్టబెడుతున్నారని ఆరోపించారు. రైతులను కొట్టి కమిషన్ల పట్టు అనే విధంగా సాగుతుంది రేవంతెరెడ్డి పాలన అని విమర్శించారు. తెలంగాణ రైతు లోకం తిరగబడే రోజు ఎంతో దూరంలో లేదని వ్యాఖ్యానించారు. అరెస్ట్ చేసిన పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన 12 మంది రైతులను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

**కాళేశ్వరం కమిషన్ విచారణ..9న హరీష్ రావు, 11న కెసిఆర్ హాజరు**

%కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుండి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను శుక్రవారం కమిషన్ ముందు హాజరుకానున్నారు. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది.

# అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణ

ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా బా లికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు. ఆకతాయిలు రోడ్లపై వెళ్తున్న అమ్మాయిలను అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్సిసార్లు ర క్షణ కరువు అవుతుందన్నారు. అందుకే అమ్మాయిలు స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీములు ను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని, అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హె చ్చరించారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళా భద్రత కోసం పటిష్టమైన విధానాలను రూపొందిస్తామన్నారు. చాలా చోట్ల ముళ్ల పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయని, దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన బిడ్డలను పారేయకుండా ఏర్పాటు చేసిన ఈ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను మేమే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఏ ర్పాటై పదేళ్లైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమని, త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని సీతక్క తెలిపారు.


## అమ్మాయిను వేధిస్తే సంఘ బహిష్కరణ

ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా బా లికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు. ఆకతాయిలు రోడ్లపై వెళ్తున్న అమ్మాయిలను అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్సిసార్లు ర క్షణ కరువు అవుతుందన్నారు. అందుకే అమ్మాయిలు స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీములు ను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని, అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హె చ్చరించారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళా భద్రత కోసం పటిష్టమైన విధానాలను రూపొందిస్తామన్నారు. చాలా చోట్ల ముళ్ల పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయని, దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన బిడ్డలను పారేయకుండా ఏర్పాటు చేసిన ఈ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను మేమే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఏ ర్పాటై పదేళ్లైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమని, త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని సీతక్క తెలిపారు.


## మంత్రివర్గ సమావేశానికి ముందు కళ్లు తిరిగి పడిపోయిన మంత్రి కొండా

సచివాలయంలోని కేబినెట్ హాల్ వద్ద గురువారం మధ్యాహ్నం కీలక ఘటన చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖ కళ్లు తిరిగి పడిపోవడంతో అక్కడ ఉన్నవారంతా కాసేపు ఆందోళనకు లోనయ్యారు. అప్పటికే మంత్రివర్గ సమావేశం ప్రారంభమవుతున్న సమయంలో ఈ ఘటన జరగడం విశేషం. వెంటనే అక్కడే హుటాహుటీన అక్కడకు చేరిన వైద్య బృందం ఆమెకు ప్రాథమిక వైద్యం అందించారు. మెడికల్ పరీక్షల అనంతరం వైద్యులు మంత్రి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని ప్రకటించారు. లో బిపి కారణంగానే ఈ సమస్య తలెత్తినట్లు డాక్టర్లు తెలిపారు. తక్షణమే ఇంజెక్షన్ ఇచ్చి, కొంత సమయం విశ్రాంతి తీసుకోవాలని ఆమెకు సూచించారు. కేబినెట్ సమావేశానికి హాజరై ఉన్న సమయంలో ఈ తాత్కాలిక అస్వస్థత కలిగినప్పటికీ, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం మెరుగ్గా ఉందని అధికార వర్గాలు వెల్లడించాయి. మంత్రి సురేఖకు తిరిగి పూర్తిస్థాయి విశ్రాంతి కల్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

## తెలంగాణవ్యాప్తంగా బీమాను అందుబాటులోకి తెచ్చిన ఎస్‌బిఐ లైఫ్




అత్యంత విశ్వసనీయ ప్రైవేట్ రంగ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, తెలంగాణలో కొత్త బ్రాంచ్ ఆఫీస్ ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలోని వినియోగదారులకు బీమాను మరింత అందుబాటులోకి తెచ్చింది. కేవలం జీవితాలకే కాకుండా జీవనోపాధులకు కూడా భద్రత కల్పించే అవసరం-ఆధారిత బీమా పథకాలతో అందరికీ సాధికారత కల్పించాలన్న కంపెనీ చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. హైదరాబాద్ జిల్లా సికింద్రాబాద్ పద్మారావునగర్, వాకర్ టౌన్ బజ్జార్ ప్లాజా 4వ అంతస్తు లో ఏర్పాటైన కొత్త శాఖను ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ తెలంగాణ రీజనల్ డైరెక్టర్ %వీ%. అభిషేక్ కర్ మజుందార్ ప్రారంభించారు. ఆర్ఎం ఏజెన్సీ పి. వంశీధర్ రెడ్డిలీ బి. సాయి బాబా మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. '2047 నాటికి అందరికీ బీమా' కల్పించాలన్న భారత బీమా రంగ నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ లక్ష్య సాధనకు ఈ వ్యూహాత్మక విస్తరణ తోడ్పడుతుంది. అర్బన్, సెమీ-అర్బన్ ప్రాంతాల్లోనూ భౌతికంగా శాఖలను ఏర్పాటు చేయడం ద్వారా బీమా భద్రతపరమైన అంతరాలను తగ్గించడం, వివిధ వర్గాల్లో ఆర్థిక సన్నద్ధత మరియు రిస్కులను అధిగమించే సామర్థ్యాలను పెంపొందించాలనేది ఎస్‌బిఐ లైఫ్ లక్ష్యం. ఎస్‌బిఐ లైఫ్‌కి తెలంగాణవ్యాప్తంగా 55 శాఖల విస్తృతమైన నెట్‌వర్క్ ఉంది. ప్రతి కస్టమరుకు నిరాటంకమైన, విశ్వసనీయమైన అనుభూతిని అందించేలా, కొత్తగా ఏర్పాటు చేసిన శాఖల్లో పాలసీల జారీ మరియు సర్వీసింగ్, ప్రీమియం రెన్యువల్స్, క్లెయిమ్స్ కోసం ప్రత్యేక సపోర్ట్ సహా పూర్తి సర్వీసులు అందుబాటులో ఉంటాయి. వ్యక్తులు, కుటుంబాలు సురక్షితంగా, ఆత్మవిశ్వాసంతో జీవించడంలో తోడ్పాటు అందించాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉంటూ ఎస్‌బిఐ లైఫ్, వృద్ధి బాటలో పురోగమిస్తోంది. ప్రియమైన వారి అవసరాలు, ఆకాంక్షలకు భద్రత కల్పిస్తూ, తమ కలలను సాకారం చేసుకునేలా ప్రజలకు సాధికారత కల్పిస్తోంది. ఈ విస్తరణనేది భౌగోళికపరమైన మైలురాయి మాత్రమే కాకుండా, జీవితంలో కీలక సమయాల్లో విశ్వసనీయ భాగస్వామిగా ఎస్‌బిఐ లైఫ్ పోషించే పాత్రను కూడా పునరుద్ఘాటిస్తుంది.

## చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట సుమోటోగా స్వీకరించిన హైకోర్టు




బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట ఘటనపై హైకోర్టు విచారణ కొనసాగుతుంది. ఈ ఘటనను కర్నాటక హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. మధ్యాహ్నం 2:30 గంటలకు హైకోర్టులో విచారణ జరుగుతోంది. అన్ని వివరాలతో నివేదికఇవ్వాలని ప్రభుత్వానికి కోర్టు ఆదేశించింది. చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాటకు దారితీసిన కారణాలపై ఇంకా పోలీసులు స్పష్టతకు రాలేదు. ఊహించని ఘటనలో 11మంది చనిపోయారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధ్యులు ఎవరో ఎఫ్ఐఆర్‌లో పోలీసులు ప్రస్తావించలేదు. విషాద ఘటనపై 15 రోజుల్లో రిపోర్ట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్య పోలీసులకు ఆదేశించారు. 18 సంవత్సరాల తరువాత ఐపిఎల్ కప్ సాధించడంతో ఆర్‌సిబి జట్టు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించడంతో చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా 50 మంది తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.

**డికె శివకుమార్‌ను అరెస్ట్ చేయాలి: కేంద్ర మంత్రి**

%బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సర్కార్ చేతకాని తనంతో ఈ ఘటన చోటుచేసుకుందని ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి. ఈ ఘటనపై గురువారం కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే మీడియాతో మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. కనీస భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ దురదృష్టకర ఘటనకు బాధ్యత వహిస్తూ.. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు.. ఈ ఘటనలో డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. థియేటర్ తొక్కిసలాటలో ఒకరు చనిపోతేనే హీరో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు కదా?.. అక్కడా ఉన్నది మీ ప్రభుత్వమే కదా? అని కేంద్రమంత్రి అన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం




సత్యమేవ జయతే – మహబూబ్ నగర్మహబూబ్ నగర్ : సందర్భంగా పాలమూరు క్రిష్టియన్ కాలనీ కి చెందిన డా. ఎన్.రాజేంద్ర ప్రసాద్ మరియు అడ్వకేట్ వీ.ఆర్. ప్రణీత్ గారు పర్యావరణ పరిరక్షణ లో సామజిక బాధ్యతలను వివరించారు. జూన్ 5, 2025 %–% పర్యావరణ పరిరక్షణపై ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025 గురించిఈ ఏడాది యొక్క థీమ్ "మన భూమి. మన భవిష్యత్. మేమే పునరుద్ధరణ తరం అని నిర్ధేశించబడింది. ఈ సందర్భంగా డా. రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ:నేడు మనం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, కాలుష్యం, జీవవైవిధ్య నష్టం వంటి సవాళ్లు మానవాళి మనుగడకే ప్రమాదకరంగా మారాయి. ఈ విపత్కర పరిస్థితుల నుండి మన గ్రహాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది."పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదుబీ అది రాజ్యాంగం చెప్పిన విధిగా ప్రతి పౌరుడి నైతిక బాధ్యత కూడా," అన్నారు. "న్యాయం, నైతికత మరియు స్థిరమైన అభివృద్ధి ఆధారంగా మనం కలసి పని చేయాలి." ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం చెట్లను నాటడం మరియు సంరక్షించడం,నీటిని పొదుపుగా వాడటం,పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడం, పర్యావరణ స్పృహను పెంచడం, మన పూర్వీకులు అందించిన ప్రకృతి సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి నైతిక బాధ్యత అని అన్నారు. వీ.ఆర్. ప్రణీత్ మాట్లాడుతూ: ప్రతి పౌరుడు, ముఖ్యంగా న్యాయవాదులు, తమ వృత్తి ద్వారా సమాజానికి స్పష్టమైన సందేశం ఇవ్వాలి. పర్యావరణ నష్టం మన హక్కులను కూడా హరించగలదు," అని ఆయన పేర్కొన్నారు.అలాగే ఆయన పేర్కొన్నది:"ప్రకృతి మన ఆశయాలు నిలబెట్టే బలమైన వేదిక. పర్యావరణం కోసం కృషి చేయడం అనేది ఎప్పుడూ చిన్న పని కాదు %–% అది భవిష్యత్తుపై పెట్టే పెట్టుబడి."
మేమే ప్రకృతి కోసం నిలబడే గొంతు. ఈ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, మన భవిష్యత తరాల కోసం ప్రకృతిని కాపాడేందుకు మేము మళ్లీ ప్రయాణం చేస్తున్నాం.


## భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...





వికారాబాద్ మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణ..సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...
వికారాబాద్ మండలంలోని సిద్ధులూర్,జైదుపల్లి, గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. కొత్త ఆర్.ఓ.ఆర్ భూ భారతి 2025 చట్టం రైతుల పాలిట చుట్టం లాగా పనిచేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంలో అక్రమాలకు తావు లేదని తెలిపారు. ఈ భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు తీరుతాయని భావితరాలకు సమస్యలు రాకుండా ప్రతి రైతుకి సమస్య తీర్చే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించబడిందని తెలిపారు. వికారాబాద్ మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భూ భారతి రెవిన్యూ దరఖాస్తులు సిద్దులూర్ 103. జైదు పల్లి లో 12 దరఖాస్తులు వచ్చినట్టు. మొత్తం కలిపి 115 వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు.. గ్రామపంచాయతీల వద్ద భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, డిప్యూటీ తహసీల్దార్ అనిత. సీనియర్ అసిస్టెంట్ సురేష్ హర్ష వర్ధన్ రెడ్డి రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరేష్ సంజయ్ సరోజ కృష్ణ సంగమేష్. తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సత్య మేవ జయతే మనూర్మనూర్ మండలం బెల్లాపూర్ గ్రామ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి గారి సోదరులు మోహన్ రెడ్డి గారి కూతురి వివాహం దెగ్లూర్ లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్ మాజీ సర్పంచ్ సంగప్ప, ముజీబ్, ప్రశాంత్ సాగర్, తదితరులు ఉన్నారు.

# మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం





### కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తి ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జి కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ఎం. హేమలత, జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వారు ముఖ్యఅతిథిగా విచ్చేసి నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది,
అనంతరం న్యాయమూర్తి హేమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే పుట్టినరోజు కార్యక్రమాలకు శుభ కార్యక్రమాలకు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతూ పచ్చటి ప్రకృతిని ఏర్పాటు చేసుకుని చెట్ల నుండి వచ్చే ఆక్సిజన్ ప్రాణవాయువుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించుటకు మొక్కలు చెట్లు దోహదపడతాయన్నారు, ప్రతి ఒక్కరూ విద్యార్థిని విద్యార్థులు యువతి యువకులు మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించుకుంటూ పచ్చటి చెట్లను పరిరక్షించుకోవాలని అన్నారు,నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ మొక్కలు నాటి యావత్ మానవాళికి ఆక్సిజన్ ప్రసాదించుటకు ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగించుటకు అధిక సంఖ్యలో యువతీ యువకులు మొక్కలు నాటాలన్నారు, పచ్చటి అడవుల పరిరక్షణలో ప్రజలందరూ కంకణ బద్ధులై ఆరోగ్యంవంతమైన జీవితాలను కొనసాగించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఎం. హేమలత, అసపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తో పాటు నర్సాపూర్ ఏ.ఎస్.ఐ. మీ అబ్బో హైమత్, సీనియర్ న్యాయవాది ఎండి ఇక్బాల్ అలీ జాఫర్, లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్. స్వరూప రాణి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధు శ్రీ శర్మ, జాట్రోత్ రవి నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి, ఏ. వెంకటేష్, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది, ఎక్సైజ్ కానిస్టేబుల్ చామంతి అనిల్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కోట్లు సంపాదించిన కూటి కొరకే అంటూ తమ వంతు



సత్యమేవ జయతే – మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ : చిన్నపిల్లలనుండి ముసలివారి వరకు సహాయం చేస్తూ వారి ఆశీస్సులు పొందుతున్న డా.నిచ్చనమెట్లరాజేంద్రప్రసాద్ నిత్యం స్వచ్ఛంద సేవతో ఆదరణ పొందిన పాలమూరు క్రిష్టియన్ కాలనికి చెందిన స్వచ్ఛంద సేవకుడు డా.నిచ్చనమెట్లరాజేంద్రప్రసాద్ చేస్తున్న సేవలను గుర్తించి పలు సంస్థలు చేస్తున్న సేవలను గుర్తించి ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రతిఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ, ఇక భవిష్యత్తులో కూడా తను చేసే సేవ కార్యక్రమలను ఇదే విదంగా కొనసాగిస్తానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నానిచెప్పారు.
సమాజసేవలో ఈరోజు తను అందుకునే ప్రతి అవార్డుగాని, పొందే ప్రతి సత్కారం, తనకు దక్కే ఈ గౌరవమర్యాదలకు మొదటగా నాకు జన్మనిచ్చిన మా అమ్మానాన్నకు, కుటుంబసభ్యులకు, చదువు నేర్పిన ప్రతి ఒక్క గురువుకి పాదాభివందనం తెల్పుతూ, ప్రపంచంలో ఎంతోమంది బీదవారు కూడు, గూడు, గుడ్డ లేనిపేద జనాలు పాపం వారి మంచి చెడ్డలచూసుకోవడానికి ఎవరూ లేక దీనస్థితిలో ఆకలితో అలమటిస్తు ఒక పూట తిని తినక వుంటారు.
తనకు తోచిన సహాయం చేస్తూ, ఎంతోమందికి అల్పాహారాలు, భోజనం,వస్త్రాలు మరియు గోవులకు గోగ్రాసాలు తమ వంతు సహాయంగా వారికి అందిస్తూ, మానవసేవయే మాధవసేవగా కనిపించే వారికి సహాయం చేస్తే.. కనిపించని దేవుడి ఆశీస్సులు ఎప్పటికి వుంటాయని
అందులోనే ఎంతో ఆత్మ తృప్తి ఉంటుందని ప్రజా లోకం అర్ధం చేసుకొని ప్రతి పేదవాడికి తమకు తోచిన సహాయం వీలైతే వస్తురుపకంగా సహాయం చేయాలని, ఒక్క పూట అన్నం కోసం పరితపించేవారికి మనం చేసే చిన్న సహాయం ఒక బీదవాడి కడుపు నింపుతుంది దాని విలువ వెలకట్టలేనిది. పేదవారికి సహాయం చేయడానికి, మనలాంటి మానవులం ఎంతో మందిని దేవుడు మనకిచ్చిన కొద్దిపాటి ధనంలో వారికి పెడితే ప్రాణం ఉన్నంతవరకు వారి మదిలో మన పేరు ఎప్పటికీ ఉంటుంది. మానవుడు ఎంత ఎదిగిన గుప్పెడు మెతుకులతో జానెడు పొట్ట నింపుకోవడం కోసమే
అనే విషయాన్ని మర్చిపోవద్దని సాటివారితో ప్రేమతో ఉండాలని కోరుతూ ఎన్ని అవార్డులు వచ్చినా తృప్తి ఉండదు కానీ ఒక పేదవాడి కడుపు నింపి వారి ఆనందమూతో మనస్ఫూర్తిగా ఇచ్చే ఆశీస్సులు
అదే ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావిస్తూ, అదేవిదంగా నన్ను అభిమానించే ప్రతిఒక్కరికీ జీవితాంతం నేను, నా కుటుంబం ఋణపడి ఉంటాము. ముఖ్యముగా మరో విషయం చెప్పాలి. మా ద్వారా సేవలు అందుకుంటున్న ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెల్పుతున్నానని చెప్పారు.
మనము ఎంతసంపాదించాము అన్నది ముఖ్యం కాదు, ఎలా బ్రతుకుతున్నాము అనేది ముఖ్యం కాదు. అందం, అంతస్థులు, ఆస్తులు, డబ్బు ముఖ్యం కాదు, ఇవేవి మన వెంబడి రావు. మనము మరణం తర్వాత కూడా నిలిచి ఉండేది. కేవలం మనము చేసిన మంచి మాత్రమే.
–"ఒక మంచిస్తాయికి ఏదుగుతున్నప్పుడు మనం ఎన్నో అవమానాలు అనవసరముగా భరించాలి. ఆ సమయం లో మనకు కావాల్సింది గుండెధైర్యం తో పాటు మనము సాధించాల అనుకునే లక్ష్యం మాత్రమే కనపడాలి అని చెప్పారు. ఇక ఇ సందర్భంగా "సత్యమేవ జయతే పత్రిక" వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మన చివరి శ్వాస వరకు, మనకు జన్మనిచ్చిన అమ్మానాన్నాను, చదువు నేర్పిన గురువులను అదేవిదంగా అవసరానికి ఆదుకున్నవారిని ఎప్పటి మర్వకుండా, సమాజానికి మనకు వీలైనంత సహాయము చెయ్యండి అని ప్రతిఒక్కరిని కోరడం జరిగింది.

## అడవి తల్లి ముద్దు డంపింగ్ యార్డ్ వద్దు అంటూ 121 వ రోజుకు చేరుకున్న నిరవధిక సమ్మె...



సత్యమేవ జయతే–గుమ్మడిదల అడవి తల్లి ముద్దు డంపింగ్ యార్డ్ వద్దు అంటూ నినాదాలు చేస్తూ గురువారం నాటికి 121 వ రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పచ్చని అడవి తల్లి ఒడిలో కంపుయాడును ఏర్పాటు చేయడం పట్ల రైతు సంఘాలు మహిళలు ప్రజలు వద్దన్నప్పటికీ డంపింగ్ యార్డ్ను తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ను తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షాన మా రైతాంగం ఓపిక నశిస్తే పరిస్థితులు మరొకరకంగా ఉంటాయని ప్రభుత్వంపై నిప్పులు చెరిగార సామరస్యంగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ చేతగాని ప్రజలు అనుకోవద్దని తామనుకుంటే ఎంతటి కైనా తెగిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రాంతం పచ్చటి పల్లె వాతావరణన్ని కలుషితం చేయాలన్న దురుద్దేశంతో ఈ డంపింగ్ యార్డ్ ను మా ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారని ప్రాంత ప్రజలము అనారోగ్యాల పాలవుతామని అందుకోసమే సుమారు మూడు నెలల 15 రోజులు గడుస్తున్నప్పటికీ సామరస్యంగానే నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నామని అన్నారు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తొలగిస్తున్నట్లు ప్రకటన చేయకపోతే త్వరలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## జాయింట్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని డాక్యుమెంట్ రైటర్ల ఫిర్యాదు

సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయింలో జాయింట్ సబ్ రిజిస్టర్ –1గా విధులు నిర్వహిస్తున్న విజయకాంత్ రావుపై చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన డాక్యుమెంట్ రైటర్లు ఆదిలాబాద్ అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవికి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని 59 సర్వేనెంబర్ భూమిలో ఇటీవల జాయింట్ సబ్ రిజిస్టర్ ఎల్ఆర్ఎస్ లేకుండా 80 ప్లాట్ లకు రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. గతంలో సైతం ఈయన ఏజెన్సీ ప్రాంతమైన ఈ యాపలగూడలో సరైన పత్రాలు లేని స్థలానికి సైతం రిజిస్ట్రేషన్ చేశారని ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం అవినీతి ,అక్రమాలకు నిలయంగా మారిందని, డబ్బులు లేనిదే ఏ పని జరగడం లేదని డాక్యుమెంట్ రైటర్ల సంఘం నాయకులు ఆరోపించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం సిబ్బంది దళారులుగా అవతారమెత్తి, ఇండ్లు స్థలాల కొనుగోలుదారుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని అవినీతిపై ఇంతకుముందు అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించు కోలేదన్నారు. సబ్ రిజిస్టర్ విజయకాంత్ రావుతోపాటు సిబ్బంది అవినీతిపై రిజిస్ట్రేషన్ శాఖ డీజీకి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.



# ప్రపంచ పర్యావరణ దినోత్సవం




సత్యమేవ జయతే - మహబూబ్ నగర్మహబూబ్ నగర్ : సందర్భంగా పాలమూరు క్రిష్టియన్ కాలనీ కి చెందిన డా. ఎన్.రాజేంద్ర ప్రసాద్ మరియు అడ్వకేట్ వీ.ఆర్. ప్రణీత్ గారు పర్యావరణ పరిరక్షణ లో సామాజిక బాధ్యతలను వివరించారు.

జూన్ 5, 2025 %-% పర్యావరణ పరిరక్షణపై ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025 గురించి ఈ ఏడాది యొక్క థీమ్ "మన భూమి. మన భవిష్యత్. మేమే పునరుద్ధరణ తరం అని నిర్ధేశించబడింది. ఈ సందర్భంగా డా. రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ:

నేడు మనం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, కాలుష్యం, జీవవైవిధ్య నష్టం వంటి సవాళ్లు మానవాళి మనుగడకే ప్రమాదకరంగా మారాయి. ఈ విపత్కర పరిస్థితుల నుండి మన గ్రహాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

"పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదుబీ అది రాజ్యాంగం చెప్పిన విధిగా ప్రతి పౌరుడి నైతిక బాధ్యత కూడా," అన్నారు. "న్యాయం, నైతికత మరియు స్థిరమైన అభివృద్ధి ఆధారంగా మనం కలసి పని చేయాలి."

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం

చెట్లను నాటడం మరియు సంరక్షించడం,నీటిని పొదుపుగా వాడటం,పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడం, పర్యావరణ స్పృహను పెంచడం,

మన పూర్వీకులు అందించిన ప్రకృతి సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి నైతిక బాధ్యత అని అన్నారు.

వీ.ఆర్. ప్రణీత్ మాట్లాడుతూ: ప్రతి పౌరుడు, ముఖ్యంగా న్యాయవాదులు, తమ వృత్తి ద్వారా సమాజానికి స్పష్టమైన సందేశం ఇవ్వాలి. పర్యావరణ నష్టం మన హక్కులను కూడా హరించగలదు," అని ఆయన పేర్కొన్నారు.

అలాగే ఆయన పేర్కొన్నది:"ప్రకృతి మన ఆశయాలు నిలబెట్టే బలమైన వేదిక. పర్యావరణం కోసం కృషి చేయడం అనేది ఎప్పుడూ చిన్న పని కాదు %-% అది భవిష్యత్తుపై పెట్టే పెట్టుబడి."మేమే ప్రకృతి కోసం నిలబడే గొంతు. ఈ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, మన భవిష్యత తరాల కోసం ప్రకృతిని కాపాడేందుకు మేము మళ్లీ ప్రయాణం చేస్తున్నాం.

## ప్రతీ ఒక్కరూ తల్లి పేరిట మొక్కలు నాటాలి.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి వ్యక్తి తన తల్లి పేరిట మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్, డీసీపీ కరుణాకర్‌తో కలిసి కలెక్టర్ కలెక్టరేట్ అవరణలో గురువారం మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. కలెక్టరేట్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఇంటి వద్ద ప్లాస్టిక్ వాడకం నివారించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయాలన్నారు. ప్రజలలో మనం ఆశిస్తున్న మార్పు మన నుంచే ప్రారంభం కావాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ఆవరణలో ప్లాస్టిక్ ఏరి వేత కార్యక్రమాన్ని నిర్వహించారు పర్యవరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడీ శ్రీనివాసులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇక్కడ రోడ్డు దాటితే పునర్జన్మే.. డేంజర్ స్పాట్ గా సీతనగర్ మార్కెట్ రోడ్డు



సత్యమేవ జయతే - గోదావరిఖని గోదావరిఖని : గోదావరిఖని పైనింక్లయిన్ నుంచి చౌరస్తాకు వెళ్లే ప్రధాన రోడ్డు. మార్గమధ్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో సీత నగర్ బోర్డు వద్ద వాహనాల రాకపోకల గందరగోళం చూస్తున్నారు కదా%ౌ%! చూస్తేనే భయమేస్తుంటే.. ఇక రోడ్డు దాటాలంటే ఏలా ఉంటుందో ఆలోచించండి. అసలు విషయానికి వద్దాం%ౌ% ఇక్కడ రోడ్డు దాటితే మీరు పునర్జన్మ ఎత్తినట్లే. ఔను.. ముమ్మాటికీ ఇది వాస్తవమని స్థానికులు అంటున్నారు. రాంమందిర్ ఏరియా పరిధి సీతానగర్, మల్లికార్జున్ నగర్, అంబేడ్కర్ నగర్, రాంనగర్ తదితర ప్రాంతాల నుంచి అవతల వైపు గల కూరగాయల మార్కెట్ కు వెళ్లాలంటే ఇదే మార్గం ద్వారా రాకపోకలు సాగిస్తుంటారు.

ఇటు అటుగా ప్రతి రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. ఇటువైపు పాన్ టేలాల వద్దకు నిత్యం వినియోగదారులు వస్తుంటారు. అటువైపు పండ్ల దుకాణం, కూరగాయల మార్కెట్, మాంసం దుకాణాలకు తప్పనిసరిగా ఇక్కడి నుంచి రోడ్డు క్రాస్ చేయాలి. కానీ ఇక్కడ వాహనాల నియంత్రణ ఎవరికీ పట్టడం లేదు. దీనితో తరచుగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. కార్లు, ద్విచక్ర వాహనాలు అతివేగంగా వస్తుంటాయి. కాలి నడకన రోడ్డు దాటాలనుకునే వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఒక్క పరుగున వెళ్లాల్సి వస్తుంది. కాసేపు ఆలోచించి అడుగు తీసి అడుగు వేసేలోగా వాహనాలు వాయువేగంతో దూసుకొచ్చి ఢీకొడుతున్నాయి. ఇలా అనేక మంది ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. ఇక మహిళలు రోడ్డు దాటే పరిస్థితి అస్సలు ఉండదు. ఇక్కడ రోడ్డు దాటి కూరగాయల మార్కెట్ కు వెళ్లాలంటే మృత్యువుతో పోరాడాల్సి వస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గానీ, కార్పొరేషన్ అధికారులు గానీ స్పందించి గాంధీనగర్ వద్దమాదిరిగా ఇక్కడ కూడా మార్గంను పూర్తిగా మూసివేసి వన్ వే చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కియో జాతీయ కరాటే పోటీలకు షోటోకాన్ విద్యార్థి ఎంపిక.. అభినందించిన సీపీ గౌస్ ఆలం



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : కియో జాతీయస్థాయి కరాటే పోటీలకు 12 సంవత్సరాల విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుండి కరీంనగర్ జిల్లా జపాన్ కరెక్ట్ అసోసియేషన్ ఇండియన్ చోటో కాన్ కరాటే ఇన్స్టిట్యూట్ కు చెందిన ఎస్. సాయినితిన్ రెడ్డి ఎంపిక అయ్యాడు. ఈనెల 12 నుండి 15వ తేదీ వరకు డెహ్రాడూన్ లో నిర్వహించే కియో జాతీయ స్థాయి కరెక్టే పోటీలలో పాల్గొననున్నాడు.ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థినిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో షో టోకాన్ కరాటే రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా కియో జనరల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బుల్లి ఐలయ్య, జిల్లా ట్రెజరర్ బండారి పల్లి రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాయకపు రవితేజలు పాల్గొన్నారు

## ఈవీఎంలకు పటిష్ట భద్రత వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. ఈవీఎంలను స్ట్రాంగ్ రూములో జాగ్రత్తగా భద్రపరచినట్టు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.. వికారాబాద్ ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన ఈవీఎంల గోదామును జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూముల వద్ద ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాస పథకం లబ్ధిదారులు ఎంపికలో ఎంపీడీవో వైఖరి పై కలెక్టర్‌కు ఫిర్యాదు




సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కోసం ఎంతో మంది అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్నారని, గ్రామాల్లో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామసభలో ఎంపిక జరగాల్సినప్పటికీ జరగకుండా అధికారులు, అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు ఎంపిక చేశారన్నారు. అర్హులైన వారికి ఇండ్ల మంజూరు చేయడం లేదని ఎంతో మంది అరులైన వారు గ్రామాల్లో ఇల్లు లేక కిరాయిలకు జీవిస్తున్నారని, అర్హులైన వారికి అన్యాయం జరిగిందని సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు.

నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాస పథకం కు ఎంతోమంది దరఖాస్తు చేసుకున్నారని, గ్రామసభల్లో ఎంపిక చేయకుండా ఎంపీడీవో కార్యాలయంలో అర్ధరాత్రి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపీడీవో పై అనేక అనుమానాలు ఉన్నాయని, ఎంపీడీవో కార్యాలయంలో అర్ధరాత్రి వరకు అధికార పార్టీ నాయకులను కూర్చోబెట్టుకొని ఎంపిక చేయడం జరిగిందన్నారు.మండలంలో లబ్ధిదారులు ఎంపికలో ఎంపీడీవో వైఖరి పై సమగ్రమైన విచారణ జరిపి అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మరియు రాజు యువ వికాసం పథకం మంజూరు చేసి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే స్వామి, మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ తదితరులున్నారు.

## శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో ఒపు రక్తదాన శిబిరం






సత్య మేవ జయతే నారాయణ ఖేడ్పహేల్గామ్ దాడిలో మరణించిన పర్యటకులకు నివాళు లర్పిస్తూ అలాగే ఆపరేషన్ సింధు విజయవంతం చేసిన వీర జవాన్లకు మద్దతుగా రేపు నారాయణఖేడ్ పట్టణంలో శ్రీరాంసేన ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సభ్యులు సాయిరాం తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొని అమరవీరులకు మద్దతుగా నిలబడాలని అప్పుడే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళులు అవుతాయని తెలిపారు.

## కాశీలో నృత్య ప్రదర్శనకు బయలుదేరిన ఖేడ్ విద్యార్థిని లు





సత్య మేవ జయతే నారాయణ ఖేడ్నారాయణఖేడ్ పట్టణంలోని సమ్మోహన నాట్యాలయం గురూజీ తోట ప్రశాంత్ ఆధ్వర్యంలో విద్యార్థినిలు గత కొన్ని రోజులుగా పేరిణి భరతనాట్యం శిక్షణ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో కాశీలో అక్షయ కల్చరల్ ఆధ్వర్యంలో నాట్య నీరాజనం చేయడానికి నారాయణఖేడ్ నుండి విద్యార్థినిలు 15 మంది బయలుదేరారు. మంగళ పేట్ లోని భవాని మందిరంలో మలమంచి మోహన్ జోషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వాహనం బయలుదేరింది. కాశీలో మరియు అయోధ్యలో నృత్య ప్రదర్శనన ఇవ్వనున్నట్లు గురూజీ ప్రశాంత్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షనే ధ్యేయం కమిషనర్ జి రఘు



సత్యమేవ జయతే-గుమ్మడిదల ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో కమిషనర్ జి రఘు కార్యాలయం సిబ్బంది తో కలిసి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు అన్ని గ్రామాలలో ఆయా వార్డు కార్యాలయం సిబ్బందితో కలిసి మొక్కలు నాటించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి రఘు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "తెలంగాణ రైజింగ్ 2047" కార్యక్రమంలో భాగంగా, జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవని నిర్వహించాలన్నారు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ కూడా చూడాల్సిన బాధ్యత మనందరిదేరని సూచించారు.

అనంతరం స్వచ్ఛత పై అవగాహన కల్పించారు కార్యక్రమంలో కార్యదర్శులు ఈ రాములు, బిల్ కలెక్టర్స్ కామేశ్వరి జయచిత్ర సరిత తో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యం కోసం శ్రమించాలి : ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాల కోసం శ్రమించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. హైదరాబాదులోని మోడల్స్ కళాశాలలో ఉచిత ఇంటర్ , ఐఐటీ , జేఈఈ కోచింగ్ కోసం ఎన్నికైన 15 మంది విద్యార్థులను ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు పంపించారు. ఈ సందర్భంగా జెండాను ఊపి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో ఆశ్రమ గురుకుల పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థులను రాత పరీక్ష ,ఇంటర్వ్యూలు నిర్వహించగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 15 మంది విద్యార్థులను ఐఐటీ, జేఈఈ కోచింగ్ కోసం ఐటీడీఏ ద్వారా చదివిస్తున్నామని వెల్లడించారు. గిరిజన విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉంటుందని, వారిని ప్రోత్సహించేందుకు ఐటీడీఏ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఎంపికైన గిరిజన విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డీడీ అంబాజీ, ఏసీఎంవో జగన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎంపీ నగేష్



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సం సందర్భంగా సొంత గ్రామమైన జాతర్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూల మొక్కలు, గ్రామంలోని పలు వీధులలో మండల నాయకులు గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందర , పంట పొలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలకు మొక్కలు నాటడం మంచి అలవాటని అన్నారు. జాతర్ల గ్రామంలో ప్రతి ఇంట చెట్లు ఉంటాయని, గ్రామంలో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, మాజీ జడ్పీటీసీ తాటిపల్లి రాజు, సహకార సంఘం చైర్మన్ వెంకన్న, అల్కే గణేష్, సూది నందు, అడ్వకేట్ రాములు, సూది వినాయక్ ,చంద్రకాంత్, వెంకటస్వామి ,మాజీ సర్పంచ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూమి సమస్యలు పరిష్కారం.. కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : భూ భారతి చట్టంతో భూమి సమస్యలు పరిష్కారం అవుతాయని కోరుట్ల ఆర్డీవో దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. కథలాపూర్ మండలం దూలూరు, బొమ్మెన గ్రామాల్లో భూ భారతి చట్టంపై గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి సమస్యలు ఉంటే రైతులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

రైతుల సందేహాలను నివృత్తి చేశారు. దూలూరు గ్రామంలో 65 మంది, బొమ్మెన గ్రామంలో 18 మంది రైతులు సమస్యలపై దరఖాస్తులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ లు నాగేష్, సోహెల్ పాల్గొన్నారు.

### కోరుట్ల బల్దియాకు 'ఉత్తమ పర్యావరణ పనితీరు' అవార్డు




సత్యమేవ జయతే – కోరుట్ల కోరుట్ల : అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ పోల్యూషన్ కంట్రోల్ బోర్డు (టీజీపీసీబీ) ప్రకటించిన అవార్డులకు కోరుట్ల బల్దియా ఎంపికైంది. హైదరాబాద్ లోగురువారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో 'ఉత్తమ పర్యావరణ పనితీరు' అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పోల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ గుగ్లావత్ రవి చేతుల మీదుగా అవార్డును కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరు మహేష్ అందుకున్నారు. కోరుట్ల పట్టణ మున్సిపల్ పరిధిలో ఇంటింటా చెత్త సేకరణ, వెహికల్ ట్రాకింగ్ సిస్టం, తడి చెత్త తో ఎరువు తయారీ, డీఆర్సీసీ సెంటర్ ద్వారా చెత్తను తడి– పొడి చెత్తగా వేరు చేసి సేంద్రీయ ఎరువు తయారీ, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు మున్సిపల్ ఆటోల ద్వారా సేకరించిన చెత్తను వివిధ రూపాల్లో వేరు చేసే రీసైక్లింగ్ పద్ధతి విధానాన్ని పరిశీలించిన ఉన్నతాధికారులు కోరుట్ల మున్సిపాలిటీని ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డుకు ఎంపిక చేశారు. కోరుట్ల మున్సిపాలిటీకి అవార్డు రావడంపై మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో తడి పొడి చెత్త సేకరణ, నిషేధిత ప్లాస్టిక్ నివారణలో ప్రజలు అందిస్తున్న సహకారంతోనే అవార్డు దక్కిందని తెలిపారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు.. సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల: రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. వేములవాడ పట్టణంలోని ఎరువులు విత్తనాల దుకాణాలను ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలో ఎరువులు ,విత్తనాలు నిబంధనలు ప్రకారం విక్రయించాలని సంబంధిత అధికారులను, విక్రయదారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం వేములవాడ పట్టణంలోని హనుమాన్ ఎంటర్ప్రైజెస్ విత్తనాలు, శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువులు అండ్ విత్తనాలు విక్రయ దుకాణాలను, గోదాములను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా దుకాణాల్లో విత్తనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువులు దుకాణం లోని సేల్స్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేయగా రిజిస్టర్ల ప్రకారం గోదాములో ఎరువులు లేనట్లు గమనించి సదరు దుకాణంలో అమ్మకాల నిలిపివేతకు నోటీసులు జారీ చేయవలసిందిగా అధికారులకు సూచించారు. సదరు నోటీసులకు సరైన సంజాయిషీ ఇవ్వని యెడల దుకాణాన్ని సీజ్ చేయవలసిందిగా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని , కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని విక్రయ యజమానులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఏడిఏ రామారావు, మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయాలపై ఏసీబీ దాడులు.. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ నలుగురు ఉద్యోగులు



సత్యమేవ జయతే – నిర్మల్/రంగారెడ్డి నిర్మల్/రంగారెడ్డి : లంచాలకు మరిగిన నలుగురు మున్సిపల్ ఉద్యోగులను ఏసీబీ అధికారులు గురువారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిర్మల్ , రంగారెడ్డి జిల్లా తూంకుంట మున్సిపల్ కార్యాలయాలపై దాడులు నిర్వహించారు.

నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న గైక్వాడ్ సంతోష్‌కుమార్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఎండీ సోయబ్ అహ్మద్‌ను గురువారం బాధితుడు కొత్తగా నిర్మించుకున్న ఇంటికి నెంబర్ కేటాయించాలని సంప్రదించాడు. అయితే లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీని ఆశ్రయించాడు.

దీంతో అధికారులు వ్యూహం ప్రకారం బాధితుడి నుంచి రూ.6వేలు లంచం తీసుకుంటున్న ఇద్దరిని పట్టుకుని కేసు నమోదు చేశారు. విధుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడినందుకు ఇద్దరిని కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరు పరిచామని ఏసీబీ అధికారులు తెలిపారు.

– రంగారెడ్డి జిల్లాలో....

రంగారెడ్డి జిల్లా తూంకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్‌పేట వార్డ్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ కె రాంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ ఏ శ్రవణ్ రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. బాధితుడు ఇంటికి సంబందించిన మ్యూటేషన్ పని కోసమని అధికారులను సంప్రదించగా డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో అధికారులు వలపన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరిని నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనగడ : ఎస్ఆర్ దిలీప్ కుమార్




సత్యమేవ జయతే – జయశంకర్ భూపాలపల్లి జయశంకర్ భూపాలపల్లి : పర్యావరణంతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కాలుష్య కారకాలైన పరిశ్రమల వ్యర్థాలు, ప్లాస్టిక్ వాడకంను తగ్గించాలని, అడవుల నరికివేత పై ద్రుష్టి సారించాలని అన్నారు.

ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, స్పెషల్ పి.పి విష్ణువర్ధన్ రావు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివకుమార్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ, జి. ప్రియాంక, న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్, సంగేమ్ రవీందర్, రజినీకాంత్, భూపాలపల్లి ఎస్సై రమేష్, కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలిద్దాం : కలెక్టర్ విజయేందిర బోయి





సత్యమేవ జయతే – మహబూబ్ నగర్ మహబూబ్ నగర్ : నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించి పర్యావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మయూరి పార్క్ వద్ద రహదారి వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించే డ్రైవ్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా అధికారులు, విద్యార్థులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను జయిద్దాం అనే థీమ్ తో ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి, ఆహార భద్రతకు ముప్పు కలిగిస్తుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలోకి వెళ్ళడం వల్ల సముద్ర జీవులు మరణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ కణాలు మట్టి, నీరు, ఆహారంలోకి చేరి మానవులకు హాని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన , వకృత్వం,డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన వారికి మెమెంటోలు అందజేశారు. పర్యావరణ కాలుష్య మండలి ద్వారా జూట్ తో తయారు చేసిన బ్యాగ్ లను విద్యార్థులకు పంపిణీ చేశారు. అంతకు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో సత్య నారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, డీపీఆర్‌వో శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కల్వ భాస్కర్, పరిశ్రమల శాఖ జీఎం ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల నమోదులో తప్పిదాలు చేయవద్దు : కలెక్టర్ సంతోష్ కుమార్

సత్యమేవ జయతే - కల్వకుర్తికల్వకుర్తి : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ నమోదులో తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బి సంతోష్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసేందుకు వచ్చిన ఆర్జీదారులతో కలెక్టర్ మాట్లాడారు.

రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఆర్జీదారుడికి తప్పనిసరిగా రసీదుని అందజేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు చేసుకున్న వారి యొక్క సమస్యలు అక్కడే పరిష్కారం అయ్యే అవకాశం ఉంటే తహసిల్దార్ వెంటనే చొరవ తీసుకుని పరిశీలించాల్సిందిగా ఆదేశించారు.

సమస్య పరిష్కారం కాని దిశలో ఎందుకు పరిష్కరించలేకపోతున్నామనే విషయాన్ని దరఖాస్తుడికి వివరించాలని అన్నారు. దరఖాస్తుదారుడు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వాటికి ఒక పరిష్కార మార్గాన్ని సూచించే విధంగా అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఆయన వెంట ఆర్డీవో శీను, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.



## కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి




సత్యమేవ జయతే - పరిగిపరిగి : కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని పరిగి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య కోరారు. ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరిగి పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం జరిగిన అవగాహన కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. వేసే ప్రతి అడుగు కాలుష్య నివారణకు ముందడుగు నినాదంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పర్యావరణం, చెట్ల ప్రాముఖ్యత, వాటి అవసరాలు, పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించే విధానంపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

ప్లాస్టిక్ నిషేధం వంటి అనేక అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా కాలుష్య నివారణలో అందరినీ భాగస్వాములను చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, అలాగే వాటిని పరిరక్షించే బాధ్యత అందరు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టణ వాసులకు మొక్కలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేష్, అధికారులు, సిబ్బంది, మెప్మా సభ్యులు, వివిధ మహిళా సంఘాల సభ్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి : ఆర్డీవో రమేష్ రాథోడ్



సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ రూరల్ : వేలేరు మండలం సోడాషపల్లి గ్రామంలో జరుగుతున్న భూభారతి సదస్సును హనుమకొండ ఆర్డీవో రమేష్ రాథోడ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలపై ఆరా తీశారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్‌ను ప్రవేశపెట్టిందని అన్నారు. భూభారతి సదస్సుపై రైతులకు వివరించారు. భూ సంబంధిత సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కొమి, డీటీ వేణుగోపాల్, ఆర్ఎఐ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా ను ప్లాస్టిక్ రహిత జిల్లా గా రూపొందించాలి. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...గురువారము అటవీ శాఖ అద్వర్యం లో ఎండింగ్,ప్లాస్టిక్, పొల్యూషన్. కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్లాస్టిక్ అనేది నిత్య జీవితం లో బాగమై చివరకు మన ఆహారం లో మాక్రో ప్లాస్టిక్ రూపం లో చేరుతుందని , అది మన ఆరోగ్యం పై తీవ్ర ప్రబావం చూపుతుందని , ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ ప్లాస్టిక్ రహిత జీవన విధానం లోకి మారాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలని,మొక్కలు నాటడం, పెంచడం జీవిత చర్యల్లో భాగం కావాలన్నారు.కాలుష్య మరియు ప్లాస్టిక్ రహిత జిల్లా గా ఏర్పాటు చేయాలనీ, సమాజంలోని ప్రతి వ్యక్తి పర్యావరణాన్ని కాపాడుతానని ప్రతిన బూనాలన్నారు.భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని పిలుపునిచ్చారు. త్వరలో అనంతగిరి ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా మారుస్తామన్నారు.అనంతగిరి అర్బన్ పార్క్ లో జరిగే అభివృద్ధి పనులను కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. పనులు తొందరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్, అటవీ రేంజ్ ఆఫీసర్ శ్యామ్ కుమార్, రాజేందర్, ప్రతిమ, అటవీ సెక్షన్ అధికారి అరుణ, ఉద్యాన్ కేర్ స్వచ్చంద సమస్త నిర్వాహకులు,

విద్యార్థినులు మరియు సత్య సాయి సేవా ట్రస్ట్ వారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు..

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : కలెక్టర్ ప్రావీణ్య



సత్యమేవ జయతే - హనుమకొండహనుమకొండ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. గురవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి వివిధ రకాల పండ్ల మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా అధికారులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, లక్ష్మీ రమాకాంత్, చంద్రశేఖర్, రవీందర్ సింగ్, కలెక్టరేట్ పాలనాధికారి గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను తరిమికొడదాం.. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం..



మహబూబ్ నగర్ : ప్లాస్టిక్‌ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని నారాయణపేట జిల్లా జడ్పీ సీఈవో శైలేష్ సూచించారు. గురువారం మరికల్ మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీని నిర్వహించారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కోసం ర్యాలీలను నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ.. కిరాణం, హెూటల్స్‌లో ప్లాస్టిక్ నివారిద్దామని ప్లాస్టిక్ వాడడం వల్ల అనర్థాలు ఎక్కువ ఉన్నాయని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, అఖిలపక్ష నాయకులు సూర్య మోహన్ రెడ్డి, రాజేష్ యాదవ్, కృష్ణయ్య, సూర్య ప్రకాష్, సురేందర్ గౌడ్, లంబడి రాములు, కాటకొండ ఆంజనేయులు, రామకృష్ణ, మహేష్ తో పాటు అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : చెప్యాల రాజేశ్వర్ రావు



సత్యమేవ జయతే - కొండపాకకొండపాక : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత అని సిద్దిపేట జిల్లా హరిత సేన ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్ రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినపల్లి సంతోష్ కుమార్ పిలపు మేరకు కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లిలో గురువారం హరితసేన ఆధ్వర్యంలో పాఠశాల అవరణలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్లే పర్యావరణ పరిరక్షణ జరుతుందన్నారు. నాటిన మొక్కలను ప్రజలు సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ అనిల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బాలచందర్ గౌడ్, భాస్కర్, కనక సేన, నందు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ ఆలేరు పర్యటనను అడ్డుకుంటాం : నవీన్ గౌడ్



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : ఆలేరు నియోజకవర్గంలో శుక్రవారం జరిగే ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం కోశాధికారి పూడూరి నవీన్ గౌడ్, కార్యదర్శి మేడబొయిన గణేశ్ తెలిపారు. బొమ్మలరామారం మండల కేంద్రంలో గురువారం మాజీ సర్పంచుల సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత 18 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకునేందుకు సర్పంచులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

రూ.130 కోట్లు రిలీజ్ చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దపు ప్రచారాలు కొనసాగిస్తుందన్నారు. బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో సర్పంచులకు మరిన్ని అప్పుల పెరిగి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తక్షణమే పెండింగ్ బిల్లులు విడదల చేయాలని, లేనియెడల సర్పంచులు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోవింద్ గౌడ్, శ్రీనివాస్, దామోదర్, శ్రీను నాయక్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## మాదిగ లకు మంత్రి పదవి ఇవ్వాలి





.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.గురువారం ఢిల్లీలోఅఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున ఖర్గే గారినీ మరియు అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ కలిసి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ గారు,చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , మరియు తుంగతుర్తి శాసనసభ్యులు దుబ్బ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు

# నాచారంను ఉత్తమ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సత్యమేవ జయతే – ఉప్పల్
ఉప్పల్: నాచారం డివిజన్‌లోని సాయినగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులకు గురువారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో నాచారం డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యలు లేకుండా చూస్తామన్నారు.
సిమెంట్ రోడ్ల సమస్యలు లేకుండా డివిజన్‌ను ఉత్తమ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.



డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. సమస్యల పరిష్కారానికి నిధులు సమకూరుస్తున్నామని తెలియజేశారు. ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే తప్పక పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తి, వినీత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్, జలమండలి సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అనంతగిరి అడవిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సత్యమేవ జయతే – వికారాబాద్ వికారాబాద్ : వికారాబాద్ జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం వికారాబాద్ అనంతగిరిలో అటవీ శాఖ అద్వర్యంలో ఎండింగ్ ప్లాస్టిక్ పోల్యుషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేది నిత్య జీవితంలో భాగమై చివరకు మన ఆహారంలో మాక్రో ప్లాస్టిక్ రూపం లో చేరుతుందన్నారు. అది మన ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ ప్లాస్టిక్ రహిత జీవన విధానంలోకి మారాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలని, మొక్కలు నాటడం, పెంచడం జీవిత చర్యల్లో భాగం కావాలన్నారు. కాలుష్య, ప్లాస్టిక్ రహిత జిల్లా గా ఏర్పాటు చేయాలనీ, సమాజంలోని ప్రతి వ్యక్తి పర్యావరణాన్ని కాపాడుతానని ప్రతిజ్ఞ బూనాలన్నారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని పిలుపునిచ్చారు. త్వరలో అనంతగిరి ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా మారుస్తామన్నారు.



అనంతగిరి అర్బన్ పార్క్ లో జరిగే అభివృద్ధి పనులను కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. పనులు తొందరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్, అటవీ రేంజ్ ఆఫీసర్ శ్యామ్ కుమార్, రాజేందర్, ప్రతిమ, అటవీ సెక్షన్ అధికారి అరుణ, ఉద్యాన్ కేర్ స్వచ్ఛంద సమస్త నిర్వాహకులు, విద్యార్థినులు, సత్య సాయి సేవా ట్రస్ట్ వారు పాల్గొన్నారు.

## రైతు మహొత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి



హుస్నాబాద్ : ఈనెల 6 తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగే రైతు మావోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం పరిశీలించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తున్న కిసాన్ మేళాలో జరుగుతున్న ఏర్పాట్ల తీరుపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు మహొత్సవ ప్రారంభ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి దాదాపు 6000 మంది రైతులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు, రైతులను కార్యక్రమానికి తీసుకురావడానికి ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా బస్సులను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు.
నూతన విత్తనాలు వ్యవసాయ పనిముట్లు తోపాటు పలు అంశాలను రైతులకు వివరించేందుకు శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు జిల్లా కలెక్టర్ మన చౌదరి చెప్పారు. మూడు రోజులపాటు జరిగే రైతు మహొత్సవానికి హాజరవుతున్న రైతుల కోసం భోజన వసతి మంచినీటి వసతితో పాటు మొబైల్ వాష్ రూమ్స్‌ను సగం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్డిఓ రామమూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఏసీపీ సదానందం పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ పట్టణం, ధారూర్ మండలం కేరెల్లి, మన్నెగూడ, నవాబ్ పేట, మోమిన్ పేట్ లలో జరిగిన వివాహాలకు హాజరై వధువరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### అడవి తల్లి ముద్దు డంపింగ్ యార్డ్ వద్దు అంటూ 121 వ రోజుకు చేరుకున్న నిరవధిక సమ్మె...

సత్యమేవ జయతే-గుమ్మడిదల అడవి తల్లి ముద్దు డంపింగ్ యార్డ్ వద్దు అంటూ నినాదాలు చేస్తూ గురువారం నాటికి 121 వ రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పచ్చని అడవి తల్లి ఒడిలో కంపుయాడును ఏర్పాటు చేయడం పట్ల రైతు సంఘాలు మహిళలు ప్రజలు వద్దన్నప్పటికీ డంపింగ్ యార్డ్ను తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ను తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షాన మా రైతాంగం ఓపిక నశిస్తే పరిస్థితులు మరొకరకంగా ఉంటాయని ప్రభుత్వంపై నిప్పులు చెరిగార సామరస్యంగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ చేతగాని ప్రజలు అనుకోవద్దని తామనుకుంటే ఎంతటి కైనా తెగిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రాంతం పచ్చటి పల్లె వాతావరణన్ని కలుషితం చేయాలన్న దురుద్దేశంతో ఈ డంపింగ్ యార్డ్ ను మా ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారని ప్రాంత ప్రజలము అనారోగ్యాల పాలవుతామని అందుకోసమే సుమారు మూడు నెలల 15 రోజులు గడుస్తున్నప్పటికీ సామరస్యంగానే నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నామని అన్నారు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తొలగిస్తున్నట్లు ప్రకటన చేయకపోతే త్వరలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## సౌదీలో గుండెపోటుతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి.. ఆ కుటుంబానికి అండగా నిలిచిన కేటీఆర్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానని భరోసానిచ్చే కేటీఆర్, దేశం కాని దేశంలో గుండెపోటుతో మరణించిన కార్యకర్త మృతదేహాన్ని కుటుంబసభ్యుల చెంతకు చేర్చడంలో అండగా నిలిచారు.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకర్గంలోని హేమ్లానాయక్ తండాకు చెందిన విస్లావత్ బాబ్యకు బీఆర్ఎస్ పైనా, కేసీఆర్ పైనా అంతులేని అభిమానం. ఓవైపు గులాబీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే బతుకుదెరువు కోసం వ్యవసాయం చేసుకునేవారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సాగుబడి కష్టంగా మారడంతో సొంతూర్లో ఉండలేక బతుకుదెరువు కోసం సంవత్సరం క్రితం సౌదీ అరేబియాకు వెళ్లారు. దురదృష్టవశాత్తు గత నెల 27 నాడు తీవ్రమైన గుండెపోటు రావడంతో అక్కడే చనిపోయారు.
సౌదీలో ఉండే కఠిన నిబంధనలతో మృతదేహాన్ని సొంతూరుకు రప్పించడంలో కుటుంబసభ్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో విస్లావత్ బాబ్యను కడసారైనా చూసుకోలేమంటూ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఈ విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలియజేశారు.
భారత విదేశాంగ అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని ఇండియాకు రప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు వారికి అవసరమైన సమాచారాన్ని దౌత్యకార్యలయానికి అందించారు. ఇంతేకాదు తాను విదేశీ పర్యటనలో ఉన్నా కూడా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. కేటీఆర్ చొరవతో విస్లావత్ బాబ్య మృతదేహం రాత్రి స్వగ్రామానికి చేరడంతో ఇవాళ కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. చివరి చూపు నోచుకుంటామో లేదో అని ఆందోళన ఉన్న తమకు అండగా నిలిచిన కేటీఆర్, అంజయ్య యాదవ్‌లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### పర్యావరణ పరిరక్షనే ధ్యేయం ృ కమిషనర్ జి రఘు



సత్యమేవ జయతే-గుమ్మడిదల ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో కమిషనర్ జి రఘు కార్యాలయం సిబ్బంది తో కలిసి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు అన్ని గ్రామాలలో ఆయా వార్డు కార్యాలయం సిబ్బందితో కలిసి మొక్కలు నాటించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి రఘు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “తెలంగాణ రైజింగ్ 2047” కార్యక్రమంలో భాగంగా, జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవని నిర్వహించాలన్నారు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ కూడా చూడాల్సిన బాధ్యత మనందరిదేరని సూచించారు.
అనంతరం స్వచ్ఛత పై అవగాహన కల్పించారు కార్యక్రమంలో కార్యదర్శులు ఈ రాములు, బిల్ కలెక్టర్స్ కామేశ్వరి జయచిత్ర సరిత తో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

### ఎకరాకు రూ.70 లక్షల పరిహారం ఇస్తేనే కొడంగల్‌కు భూములిస్తాం.. సంతకాలకు రెండు గ్రామాల రైతుల నిరాకరణ




సత్యమేవ జయతే – నారాయణపేటనారాయణపేట : నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భూములు కోల్పోతున్న కాట్రేపల్లి ఎర్నాగానిపల్లి రైతులు అధికారుల ఎదుట సంతకాలను నిరాకరించారు. ఎకరాకు రూ.70 లక్షల పరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తేనే భూములిస్తామని మరోమారు స్పష్టం చేయడంతో ఆర్డీవో రాంచంద్రనాయక్, రెవెన్యూ అధికారులు వెనుదిరిగారు.గురువారం మక్తల్ మండలం కాట్రేపల్లి గ్రామంలో నారాయణపేట ఆర్డీవో రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా రైతులందరికీ పరిహారం అందిస్తామని, రైతులు భూసేకరణ సర్వేకు సహకరించి, ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అయితే రైతులు ససేమిరా అన్నారు ప్రభుత్వం కాట్రేపల్లి గ్రామాన్ని ఆర్ఆర్ సెంటర్‌గా ప్రకటించి, ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 70 లక్షల పరిహారం , ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించాలని రైతులు డిమాండ్ చేశారు.
దీంతో అధికారులు సమావేశాన్ని ముగించి ఎర్నాగానిపల్లి గ్రామంలో ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఇక్కడి రైతులు సైతం రూ. 50 లక్షల నుంచి రూ. 70 లక్షలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్, నేటి పరిధాల శాఖ అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మానవ మనుగడకు చెట్లు ఎంతో దోహదం : నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని, మానవ మనగడకు చెట్లు ఎంతగానో దోహదం చేస్తాయని నల్లగొండ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కోర్టు ఆవరణలో గురువారం ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణంలో వస్తున్న మార్పులతో పాటు భూమిపైన పెరుగుతున్న ఉష్ణోగ్రతను తగ్గించాలంటే విరివిగా మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఉందన్నారు.
ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి పెంచడం వల్ల భవిష్యత్‌లో పర్యావరణ సమస్యల పరిష్కారంతో పాటు సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టులోని వివిధ కోర్టుల న్యాయమూర్తులు సంపూర్ణ ఆనంద్, దుర్గాప్రసాద్, రోజా రమణి, శిరీష, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పురుషోత్తమరావు, డిఫెన్స్ కౌన్సిల్ నిమ్మల భీమార్జున్ రెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పర్యటక కేంద్రంగా వికారాబాద్ అనంతగిరి కొండలు, అభివృద్ధి..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా,. వికారాబాద్ లో పర్యాటక కేంద్రంగా అనంతగిరి కొండలను అభివృద్ధి చేస్తామని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. గురువారం అనంతగిరి కొండల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అటవీ అధికారి జ్ఞానేశ్వర్ తో కలిసి పరిశీలించారు. అనంతగిరి కొండలను చూడడానికి ఎంతో మంది పర్యాటకులు వస్తారని అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా ముందు సాగుతున్నట్లు తెలిపారు..

## రామానాయుడుకు ఎక్సలెన్స్ అవార్డు




సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ చైర్మన్ ఎం.రామానాయుడుకు ఎక్సలెన్స్ అవార్డు 2025 అవార్డు లభించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండో–యూకే గ్రీన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఈసీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డు అందుకున్నట్లు గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. విద్యారంగం, పర్యావరణ సంరక్షణ, ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణల విషయంలో చేసిన కృషికి ఈ గౌరవం లభించినట్లు వెల్లడించారు. యాదగిరిగుట్టలో నిర్వహించిన వన ప్రతిష్ఠ కార్యక్రమంలో అవార్డు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్, ఈసీజీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు : ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్





సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : నిరుపేదలకు అండగా నిలబడి, వారికి నిలువ నీడ ఇవ్వాలన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రతాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పి సీఈఓ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ మాణిక్యం, డీపీఓ యాదయ్య, అన్ని మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రెటరీ, ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులతో కలిసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ప్రతాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికి నిలువ నీడను కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. దశలవారీగా లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు. ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ క్షేత్రస్థాయిలో సదుపాయాలు కల్పిస్తూ ప్రజలలో మమేకమై పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకుగాను ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని ఇల్లు నిర్మించుకునే వారు ఇంటి నిర్మాణ సామాగ్రిని ఒకేసారి కొనుగోలు చేస్తే ఖర్చు తగ్గించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెకటరీలు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు : అదనపు కలెక్టర్ నగేష్




సత్యమేవ జయతే - అల్లాదుర్గంఅల్లాదుర్గం : భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. మండంలోని సీతానగర్ గ్రామంలో గురువారం నిర్వహించిన భూ భారతి గ్రామ రెవెన్యూ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సదస్సులకు వచ్చిన రైతులతో ఆయన మాట్లాడారు.

అనంతరం అదనపు కలెక్టర్ నగేష్ మాట్లడుతూ.. ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం పొందనున్నాయని తెలిపారు. భూ భారతి ద్వారా రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అంతకు ముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన సీతానగర్ గ్రామంలో మొక్కను నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసిల్దార్ మల్లయ్య, చంద్రశేఖర్, ఆర్ఐ సందీప్, తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాలం రాకముందే ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను చుట్టేసిరండి..!







వర్షాకాలంలో ప్రయాణాలు చేయడం ఇష్టంలేని వారు అంతకుముందే ఈ అరుదైన ఆఫ్‌బీట్ డెస్టినేషన్లకు వెళ్లడానికి ట్రై చేయండి. ఇవి పశ్చిమ కనుమల్లో ఉండే అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు.

అమెజాన్‌లో తక్కువ ధరకే స్మూత్ స్క్రీన్, గొప్ప పెర్ఫార్మెన్స్ చూపే టాప్ క్వాలిటీ టాబ్లెట్స్‌ను సొంతం చేసుకోండి

కొంత మంది పర్యాటకులు కొద్దిపాటి వర్షపాతం కనిపించినా తమ ప్రయాణ ఏర్పాట్లను పూర్తిగా రద్దు చేసుకుంటారు. అది వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా నిజమనే చెప్పాలి. వర్షాకాల ప్రయాణం చాలా అద్భుతంగా ఉంటుందని తెలిసినా కొందరు బయటకు వెళ్లలేరు. అయితే, అలాంటి ప్రయాణికులు వర్షాకాలం ప్రారంభమవ్వడానికి ముందే పశ్చిమ కనుమల్లోని ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను సందర్శించి రండి. ఎందుకంటే వర్షాకాలంలో ఆ ప్రదేశాలు ఎక్కువకాలం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉండటంతో అంతకన్నా ముందే ఓ ట్రిప్ ప్లాన్ చేయడం మంచిది. మరోవైపు ప్రస్తుత సమయంలో ప్రకృతి కూడా కొత్త అందాలతో నిండి ఉంటుంది కాబట్టి ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవచ్చు.

**అగుంబే, కర్ణాటక..**

కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో ఉండే అగుంబే అనే పర్యాటక ప్రదేశాన్ని దక్షిణ భారతదేశంలోని చిరపుంజీ అని పిలుస్తారు. ప్రస్తుతానికి రుతుపవనాలు చాలా దూరంగా ఉండటంతో వర్షం గురించి ఆలోచించే ప్రయాణికులు భయపడాల్సిన అవసరం లేదు. ఎంచక్కా ఫ్యామిలీతో విహరించి అక్కడి అరణ్య ప్రాంతాన్ని, చుట్టుపక్కల గ్రామాలను సందర్శించవచ్చు. ఈ ప్రదేశం గొప్ప ప్రకృతి అందాలు, సాంస్కృతిక అనుభవాలను కలిగి ఉంది. దీంతో వేసవిలో అక్కడ విహరించడానికి అద్భుతంగా ఉంటుంది.

**వట్టకనల్, తమిళనాడు..**

తమిళనాడులోని అద్భుతమైన పర్యాటక ప్రదేశాల్లో కొడైకెనాల్ ఒకటి. దానికి సమీపంలోనే ఉంటుంది ఈ వట్టకనల్ అనే మరో అందమైన ప్రదేశం. అక్కడి పరిసరాలన్నీ చాలా ఆహ్లాదకరంగా, అద్భుతంగా, అందంగా ఉండటంతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంలా అనిపిస్తుంది. చుట్టూ కొండలు, లోయలు, పచ్చిక బయళ్లు పర్యాటకుల మనసును హత్తుకునేలా ఉంటాయి. అక్కడ అద్భుతమైన హోమ్‌స్టేల సౌకర్యం కూడా అందుబాటులో ఉండటంతో ఎలాంటి బెరుకు లేకుండా హాలిడేని ప్లాన్ చేయొచ్చు.

**పొన్ముడి, కేరళ..**

కేరళలోని తిరువనంతపురం సమీపంలో ఉండే అందమైన హిల్‌స్టేషన్ పోన్ముడి. అక్కడ పొగమంచుతో కనిపించే అందమైన కొండలు, ఆశ్చర్యం కలిగించే ప్రకృతి దృశ్యాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. అలాగే అన్యదేశ సీతాకోకచిలుకలతో సహా పెద్ద మొత్తంలో అరుదైన వృక్ష, జంతుజాలం కూడా అలరిస్తాయి. ఏడాది పొడవునా అక్కడి ఉష్ణోగ్రతలు కూడా సాధారణంగా ఉండటంతో వేసవి టూరిస్ట్ స్పాట్‌గానూ పనికొస్తుంది. అలాగే కల్లార్ నది అందాలు, మీన్‌ముట్టి జలపాతం సవ్వడులు గొప్ప ఆహ్లాదాన్ని పంచుతాయి.

**పొల్లాచ్చి, తమిళనాడు..**

తమిళనాడులోని కోయంబత్తూర్‌కు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండే పొల్లాచ్చి సైతం మంచి ఆఫ్‌బీట్ డెస్టినేషన్. ఇది అన్నామలై పర్వత కొండల్లో ఉండే సుందరమైన ప్రదేశం. ముఖ్యంగా అక్కడ తేయాకు తోటలతో పాటు చెరుకు, ఇతర పంటలకు ప్రసిద్ధి చెందింది. సహజంగానే ఇది వ్యవసాయ ఆధారిత ప్రదేశం కావడంతో చూడచక్కని ప్రదేశాలు ఆకట్టుకుంటాయి. కొడైకెనాల్‌ను సందర్శించే వారు తప్పక ఈ పొల్లాచ్చిని కూడా సందర్శిస్తారు. దీంతో మీరూ ఈ రెండు ప్రదేశాలను ఒకే టూర్‌లో కవర్ చేసే వీలుంటుంది.


**చోర్లా ఘాట్స్, గోవా..**


కర్ణాటక, మహారాష్ట్ర, గోవా మూడు రాష్ట్రాలు కలగలిసే అరుదైన ప్రదేశం ఈ చోర్లా ఘాట్స్. ఇది గోవా రాజధాని పనాజీకి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రకృతి ఒడిలో అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉంటుంది. సాధారణంగా గోవాకు వెళ్లేవారంతా బీచ్‌లు, అక్కడి చారిత్రక కట్టడాలనే చూసొస్తారు. ఈ చోర్లాఘాట్స్‌ను పెద్దగా పట్టించుకోరు. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండే ఈ అందమైన ప్రదేశానికి కార్ లేదా బైక్‌పై వెళ్లాలి. విశాలమైన పొలాలు, అందమైన సరస్సులు, పురాతన వంతెనల గుండా సాగే ఆ ప్రయాణం గోవా ట్రిప్‌ను మరో లెవెల్‌కు తీసుకెళుతుంది.


# హంపీకి వెళ్లినప్పుడు ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని మర్చిపోవద్దు..!




హంపీకి సమీపంలో ఉండే దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం గురించి తెలుసా..? బహుశా మనలో చాలా మందికి ఈ అరుదైన వన్యప్రాణి సంరక్షణ కేంద్రం గురించి తెలియకపోవచ్చు. దాని విశేషాలేంటో ఇక్కడ చదవండి.%హంపీ అంటే వెంటనే గుర్తొచ్చేది శ్రీ కృష్ణ దేవరాయల కాలం నాటి పురాతన ఆలయాలు, రాతి కట్టడాలే. దీంతో అది ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే చాలా మంది పర్యాటకులు ఈ హంపీని సందర్శించడానికి ఆసక్తి చూపుతుంటారు. అయితే, అక్కడికి వెళ్లేవారిలో కొంత మంది మాత్రమే సమీపంలోని దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. ఆ అభయారణ్యం గురించి చాలా మందికి తెలియకపోవడంతో కేవలం హంపీలోని చారిత్రక కట్టడాలను చూసి తిరిగొచ్చేస్తారు. ఒకవేళ మీరూ ఎప్పుడైనా హంపీకి వెళ్లాలనుకుంటే మీ ప్రయాణ జాబితాలో ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని చూసి రావడం మర్చిపోవద్దు.









**కొంత మందికే అది తెలుసు..**

కర్నాటకలోని బళ్లారి జిల్లాలో ఉన్న దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం ఆసియాలోనే మొట్టమొదటి ఎలుగుబంట్ల అభయారణ్యం. అక్కడున్న రాతి కొండల్లో ఎలుగుబంట్లతో పాటు మరిన్ని వన్యప్రాణులు సైతం ఆవాసం పొందుతుంటాయి. దీంతో ఈ ప్రాంతాన్ని వన్యప్రాణి సంరక్షణా కేంద్రంగా తీర్చిదిద్దారు. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రసిద్ధి చెందిన హంపీ నగరానికి 15 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో అక్కడికి వచ్చేవారిలో కొంత మంది ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. మరికొంత మందికి అలాంటి ఒక ప్రత్యేకమైన వన్యప్రాణి అభయారణ్యం అక్కడ ఉందనే విషయం తెలియక కేవలం హంపీని మాత్రమే సందర్శించి తిరిగి వెళిపోతుంటారు.

**?అభయారణ్యం ఎలా ఉంటుందంటే..**

%ఈ అభయారణ్యం మొత్తం బండరాళ్లు, రాతి గుహలు, ఉద్గారాల్లో ఉంటుంది. దీంతో అక్కడ పెద్దగా వృక్షసంపద కనిపించదు. అయితే ఇక్కడ ఎలుగుబంట్లు, చిరుతపులులు, హైనాలు, నక్కలు, పాంగోలిన్లు వంటి వివిధ రకాల వన్యప్రాణులతో పాటు కొన్ని జాతుల పక్షులూ ఆవాసం పొందుతున్నాయి. మరోవైపు ఈ అభయారణ్యం ఏడాది పొడవునా తెరిచి ఉన్నా అక్టోబర్ నుండి మే వరకు మాత్రమే సందర్శించడానికి అనుకూలంగా ఉంటుంది.

ఆ సమయంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటంతో పాటు ఆయా వన్యప్రాణులను సైతం తేలిగ్గా చూసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే సందర్శకులు ఆ అభయారణ్యానికి వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి.

**నియమ నిబంధనలు ఇవే..**

సందర్శకులు అభయారణ్యం లోపల ఎలాంటి తుపాకులు, పేలుడు పదార్థాలు లేదా ఇతర ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్లరాదు.

అభయారణ్యం లోపల పెద్ద శబ్దాలు చేయడం, హారన్లు మొగించడం, పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ ఏర్పాటు చేయడం వంటివి నిషేధం.

# మన పలుకుబడికి పట్టం



తెలంగాణ ప్రాంతం నిజాం పాలనలో కునారిల్లిన సమాజం నుంచి మొదలుకొని అంటే 1930వ దశకం నుండి 2007 దశకం సగం కాలం వరకూ యశోదారెడ్డి మూడు తరాలనూ, ఆ తరాలలో వచ్చిన అనేక మార్పులనూ గమనించారు.

ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు తలలు పండిన వారి అనుభవరాశిని కాచి, వడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపు సొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి, ప్రాణధాతువుల వంటివి అంటారు యశోదారెడ్డి.

తెలంగాణ ప్రాంతం నిజాం పాలనలో కునారిల్లిన సమాజం నుంచి మొదలుకొని అంటే 1930వ దశకం నుండి 2007 దశకం సగం కాలం వరకూ యశోదారెడ్డి మూడు తరాలనూ, ఆ తరాలలో వచ్చిన అనేక మార్పులనూ గమనించారు. గ్రామాల్లో, పట్టణాల్లో వేగవంతంగా వచ్చిన మార్పులు, కుటుంబాల్లో వాటి భావజాలాల్లో వాటి ప్రభావాలూ, తదనుగుణంగా వచ్చిన మార్పులనూ గుర్తించిన ఆమె వాటన్నింటిని తన కథల్లో ప్రస్ఫుటింపజేస్తూ ప్రస్తావించారు. ఆచార్య పాకాల యశోదారెడ్డి 1929 ఆగష్టు 8న మహబూబ్‌నగర్ జిల్లా బిజినేపల్లి గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి కత్తి కాశిరెడ్డి, తల్లి సరస్వతమ్మ. గ్రామంలో అందరూ ఆమెను ఎచ్చా, ఎచ్చమ్మా అని పిలిచేవారట.

తెలుగు నుడికారాన్ని గురించి ఈ తెలంగాణ భాషా ప్రేమికురాలు ఏమంటారంటే 'ఇప్పటి మన వ్యవహార భాష సామెతల సొంపును, నుడికారపు సొగసును, జాతీయపు బిగువును కోల్పోయి కేవలం అభిప్రాయ ప్రకటనకు ఉపకరణ రూపంలో యాంత్రికంగా మారింది. ఈ స్థితి అనేక భాషల ప్రభావంతో సంభవించిన దారిద్ర్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ అసలు సిసలైన తెలుగు భాషా రుచిని ఆస్వాదించ దలిచితే తెలంగాణపు తెలుగును చదవండి, వినండి' అంటారు.

తెలంగాణ తొలితరం కథ రచయిత్రి యశోదారెడ్డి స్థానం తెలుగు కథా సాహిత్యంలో విశిష్టమైనది. తన బాల్య జీవిత ప్రభావం వల్ల యశోదమ్మకు గ్రామీణ, యాస, భాషలపైన పూర్తి మక్కువ ఏర్పడింది. యశోదమ్మ నుంచి 'ఎచ్చమ్మ'గా మారిపోయిన ఆ పల్లె కోయిల దగ్గరున్న అతిపెద్ద ఆయుధం కలం. ఆ కలం నిండా మధు రమైన తెలుగు పదబంధాలు, జాతీయాలు, నుడికారాలు, సామెతలు, పలుకుబడులు, కతలు. సహజమైన జీవిత దృశ్యాలు, ఘటనలు, అనుభవాలను చిక్కనైన భాషా సొగసులతో పొదిగి కథా రచన గావించిన రచయిత్రి యశోదమ్మ. ఇప్పటికే చాలా వరకు జన వ్యవహారంలో నుంచి తొలిగి ఎక్కడో కొన ఊపిరితో ఉన్న పలుకుబడి ఊపిరిపోకుండా కాపాడేందుకు 'ఎచ్చమ్మకతలు' కథల సంపుటిని తీసుకువచ్చారు. అందుకొరకు 'నీ,నా' భేదాలను మాని విశాల దృక్పథంతో, సమదృష్టితో పరిశీలించగలరని మనవి అంటూ 'ఎచ్చమ్మకతలు' కథా సంపుటికి తమ మనసులోని మాటను 'నా మాట' రూపంలో తెలిపారు యశోదారెడ్డి. దీనిలోని కతలను 1950లో దక్కన్ రేడియోలో 'మహాలక్ష్మి ముచ్చట్లు'గా ఆమె వినిపించారు. ఈ కతలలో నుంచి మచ్చుకు రెండు కతల సారాంశాన్ని పరిశీలిద్దాం.

'కాలం చెప్పిన తీర్పు' : ఈ కథ గ్రామంలో ఒక 'దొర వ్యవస్థ'. గ్రామంలో గోవిందు, అతని భార్య వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు. వారి కొడుకు ఎలమంద, కోడలు బీమమ్మ వారి కొడుకు కోదండం. వారందరికీ దొర కుటుంబం కలిగించిన ఇబ్బందులతో పాటు నిబద్ధతతో, శ్రమతత్వంతో బీమమ్మ కుటుంబం ఎదిగిన తీరును కండ్ల ముందుంచుతుంది. ఎలమంద పొలం పని చేస్తూ పాముకాటుతో చనిపోతాడు. నర్సయ్య పంతులు మాట మీద బీమమ్మకు కొంత భూమిని ఇచ్చి ఆమె కొడుకు కోదండాన్ని తన కొడుకుతో పాటు చదివిస్తాడు దొర గోపాల్‌రావు. గోపాల్‌రావు గుండెపోటుతో మరణించడంతో పెత్తనం దొరసాని పాపమ్మ చేతికొస్తుంది. ఆమె దృష్టి బీమమ్మ కష్టంతో సాగు చేసుకుంటున్న కూరగాయల తోటపై పడుతుంది. కరణం భార్య అండమ్మ సహాయం తో పాపమ్మ ఆమె గుడిసెనూ, తోటనూ నాశనం చేయిస్తుంది. అంతే కాదు పరీక్షల సమయంలో కోదండాన్ని పిలిపించి అతని చదువును చెడగొట్టాలనుకుంటుంది. అది తెలిసి భీమమ్మ దొరసానిని ఛీత్కరించుకుంటుంది.

కొన్నేండ్లు గడిచాక ఆగష్టు15న ఆ ఊరిలో జెండావిష్కరణ బాధ్యత కొత్తగా వచ్చిన డిప్యూటీ కలెక్టర్ కోదండంపై పడుతుంది. డిప్యూటీ కలెక్టర్ హెూదాలో ఆ ఊరికి వచ్చిన కోదండం ముందుగా బీమమ్మకు, నర్సయ్య పం తులు కాళ్ళకు దండం పెట్టి, తనకు వేసిన దండ[illegible]టికి పోయి ఆయన ఫొటోకు వేస్తాడు. ఆ సంఘటన చూసిన పాపమ్మ తాను ఒక హీనమైన ప్రాణిగా భావించుకుంటుంది. పెద్ద దొర రాసిచ్చిపోయిన భూమి పట్టా కాగితాలను దొరసాని చేతిలో పెట్టి 'అమ్మా మ నుషుల్ని మనుషుల్లా చూడడం నేర్చుకోండి. కాలం మారింది. వెనకటి జులుం చెల్లదు, ఎద మెత్తన మంచిది. అని దండం పెట్టి తన వాహనం లో తల్లిని, నర్సయ్య పంతులునూ తీసుకొని వెళ్ళిపోతాడు కోదండం. ఈ కథలో కాల మే తీర్పు చెప్తుంది.

దొరా నన్ను అమ్ముకోకు : ఈ కథ ఊరిలో మంచిగా బతుకుతున్న పరమేశం, అతని భార్య సీతమ్మ, దోస్తుగా వచ్చి సీతమ్మపై కన్నేసి పరమేశం జీవితాన్ని తప్పుదారి పట్టించ జూసిన ఒక దుర్మార్గుడి చుట్టూ అల్లిన కథ. దోస్తు మాటలతో ప్రభావితుడైన పరమేశం తన వేషాన్నీ, పద్ధతులనూ మార్చుకుంటాడు. సీతమ్మను అంతగా పట్టించుకోడు. అయినా అతని తప్పిదాలన్నీ మరచి సీతమ్మ భర్తను ప్రేమిస్తూనే ఉంటుంది. ఆహారపు అలవాట్లతో సహా జీవన విధానాన్ని మార్చేసిన ఆ దోస్తు పలు ప్రలోభాలతో పరమేశంను ఏమార్చే ప్రయత్నం చేస్తాడు. 'గుడికుప్ప' దగ్గర రోడ్డు ప్రారంభోత్సవానికి మినిష్టరును ఆహ్వానిస్తారు. ఆ సందర్భంగా అక్కడ మినిష్టర్‌కు, ఇతర అధికారులకూ సీతమ్మ చేసిన వంటలు బాగా నచ్చుతాయి. పరమేశాన్ని దగ్గరకు పిలిచి 'సూడు పరమే శం నీవు అదృష్టవంతుడివి. సీతమ్మ నీకు పెండ్లామైంది. ఆ తల్లి అసొంటి చేదోడు ఉండంగ నీకేం కొదువయ్య ! అన్ని ఏర్పాట్లు బందోబస్తుగనె నడ్సినవి' అంటూ సెబా సు పలికి వెళ్తాడు. మిగిలిన వాళ్లకు తిండి తిప్పలు చూ స్కోటంలో మునిగిపోయిన పరమేశం దోస్తు కోసం వెతుకుతాడు. ఆ సమయంలో పరమేశంకు అతని భార్య సీత గుర్తొస్తుంది. ఏదో తప్పు చేస్తున్నట్లనిపిస్తుంది. ఈ పూట కు సీత నేను కల్సి భోజనం చేస్తం అనుకుంటూ ఇంట్లోకి పోతుంటే సీతతో అసభ్యంగా మాట్లాడుతున్న దోస్తు గొం తు వినిపిస్తుంది. ఆ క్షణంలోనే వచ్చిన పరమేశంను జూసిన సీత తన సేయి వట్టిన ఆ దోస్తును గజ్జికుక్కను చూసి సీదరించుకుని, పురుగును దుల్పరిచ్చినట్టు దుల్పరిచ్చి నీకెంత ధైర్నంరా? అనుకుంటూ ఇడిపిచ్చుకొని పరమేశాన్ని అల్లుకుంట దొరా! నన్నుగూడ అమ్ముకోకు అంటుంది. దోస్తును నిప్పులొలుకుతున్న చూపు జూస్తా డు పరమేశం. ఆ సూపును తట్టుకోలేని దోస్తు జారుకుంటాడు. తప్పు తెలుసుకున్న పరమేశం 'సీతా.. చచ్చిన పామును కొట్టకు' అంటూ పశ్చాత్తాపంతో సీతతో లోపలికి నడుస్తాడు. ఈ కథల్లోని సంభాషణలన్నీ తెలంగాణ భాష, యాసల సంస్కృతికి అద్దం పడతాయి. అనితరసాధ్యమైన కథారచన, శైలి, ఇతివృత్తం, రూప నిర్మా ణం, భాషాధారలన్నీ కూడా యశోదారెడ్డి ప్రత్యేక లక్షణాలు. కథలన్నీ సానుకూల మార్పును కోరుకునేవే. ఆలోచింపజేసేవే. తెలంగాణ భాష, యాస పట్ల ప్రే మను మమకారాన్ని కలిగించేవే. అసలు సిసలైన భాషతో, యాస తో కూడిన యశోదమ్మ సాహిత్యాన్ని, తెలుగు భాషా రుచి ని ఆస్వాదిద్దాం. 'నాకు సాధ్యమైనంత వరకు రేడియో ప్రసంగాల ద్వారా ఈ మాట తీపిని ప్రసారం చేయడం జరిగింది. మా ఊరి ముచ్చట్లు తర్వాత ఇది రెండో కథా సంపుటి. యాస ముసుగులో దాగిన ఆణిముత్యాలను ఏరి తెలుగు సాహితీ సుందరిని అలంకరిస్తారనే ఆశతో ఈ కృషి చేయడం జరిగింది' అన్న మన యశోదమ్మ ఆశలను, ఆకాంక్షలను అర్థం చేసుకుని, అక్కున చేర్చుకుందాం.

# పక్షి వాలే గానమొకటి...



ఇంకొంచెం వెలుగులు వస్తే బాగుండు
ఎవరో ఆ తెర తీస్తే బావుణ్ణు
మసకబారిన చంద్రుడు
భూమిని ప్రశ్నిస్తున్నాడు
ఏ కలుగులో ఈ మనుషులని
విఫలులై చూడడం తప్ప
ఏం చేశాం మనం
నిషేధ నిప్పు కణికై ప్రగాఢంగా
దిండు కింద పొగలు లేపుతుంది
ఇంకా అక్కడే నిరీక్షిస్తున్నావా
రెండు పరిచర్యల కాడ
ఎండుటాకుల మైదానంలో
కొంత పూతను కూడా మేలుకొలుపు
నిలబడు కాసేపు వణకక..
వీలున్నప్పుడే జీవించేస్తే
భుజాన భారపు మూట వేసుకోక..
నడుస్తున్న కాలానివే నువ్వు కదా
ఇంకేం చూస్తావు తల లోపలికి
అరచేత్తో అలా తాడించు ఆకాశంలోకి
కొన్ని అరలు తెరుచుకోవచ్చు
కన్న కలలన్నీ ఒక్కో కుండగా
పోగుపడుతూ
నీ దేహం మొత్తం నిండి మక్కిపోయాయి
వేడి తగిలి మొలకలెత్తి ముక్కిపోయాయి
అయ్యో గమనించాలి నిజానికి
బూజుపట్టి ఎండిపోయాయో
కానీ మహాశక్తి సంపన్నుడి ప్రయత్నం..
మళ్ళీ మళ్ళీ తెగిన పాటలా
క్రమంగా నిత్యంగా కాకుండా
విడిచి విడిచి ఆ నిడివిలో అప్పుడప్పుడు..
ఆమాత్రం దానికి ఇలా ఉంటే
మరి మొత్తంగా నిరంతరంగా చేసి ఉంటే
ఈ రోజు అది తోటై విరగబూసేది
పక్షులు వాలే గానమయ్యేది
ఒక సారవంతమైన పాఠం అయ్యేది
కదా!



మత ఘర్షణలతో మారణహోమం
చెప్పేది ప్రజాస్వామ్య నీతులు...
చేసేది ధనస్వామ్య చేతలు
భిన్నత్వంలో ఏకత్వంలా కలిసిమెలిసి
జీవిస్తున్న మతాల మధ్య మత ఘర్షణలు..
మారణహోమం సృష్టించటానికి
లౌకిక భారతదేశాన్ని 'హిందూత్వ' రాష్ట్రంగా
మార్చేందుకు ఆర్ఎస్ఎస్ పథకం
'ఒకే దేశం, ఒకే ప్రజ, ఒకే చట్టం' పేరుతో
ముస్లింలను ఒంటరి చేయటమే అసలు కుట్ర
దానికి ఆయుధం యుసిసినే
మత విశ్వాసాలు.. సామాజిక న్యాయం,
జీవనశైలి, సాంస్కృతిక విభేదాలతో
వ్యక్తిగత చట్టాలు, హక్కులు,
కుటుంబ సంబంధాల నిర్ణయం
వాటి విచ్ఛిన్నానికే కేంద్రం కంకణం
అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహం
కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలే లక్ష్యం
ఏకరూప పౌరస్మృతి కోసమే ఆరాటం
ఆర్ఎస్ఎస్ ప్రణాళికతో వచ్చే ఎన్నికలే లక్ష్యం

# స్త్రీవాదం సంఘటిత పరచిన కవిత్వం



జీవితమనేది ఒక అద్భుతమైన గాథ. ఈ గాథలోని పాత్ర కలలు కనాలి. కలలు కూడా కననివ్వని, కన్న కలలను దోచుకొని అణగదొక్కే ఒకానొక సమాజం ఉన్నంతవరకూ మహిళాలోకం అభివృద్ధి దిశలో పయనించలేదు. ఈ కుట్రలను ఛేదించాలంటే, బీ వైజ్, బీ బ్రేవ్, బీ ట్రిక్కీ అనేలా ఉండాలి. ఈ సత్యాన్ని గ్రహించి కొత్త అడుగులు వేస్తేనే స్త్రీ సమాజం మనగలుగుతుంది. ఇదే ప్రయత్నం చేస్తున్నది ప్రస్తుత స్త్రీ సమాజం అని చెప్పేదే 'సంఘటిత' శక్తి! నేను ఎగురగలనా అనే సందేహం నీకు వచ్చిన మరుక్షణం ఆ పని ఎన్నటికీ చేయలేని స్థితిలో నీవు పడతావు అనే మాటను తరచి చూసుకోవాలి. నువ్వు నడవగలిగినంత, నువ్వు మాట్లాడగలిగినంత, నువ్వు ఎగురగలిగినంత%ా%. ఎగురలేకపోతే చింతించనక్కర లేదు. ఎంత ఎత్తుకు ఎగురగలిగితే అంత. నిజాయితీని తలకెత్తుకున్నవాళ్లు సోపానాలను ఎదురేగుతూ ఎక్కేస్తారు. ఈ సోపానాలు ఏవో తెలిపే కవిత్వమే, కథలే స్త్రీవాద సాహిత్యం. కౌటుంబిక జీవన వ్యవస్థకు ప్రాధాన్యమిచ్చే దేశం మనది. స్త్రీ, పురుషులిద్దరూ సమానస్కంధులు. కానీ ఇండ్లల్లోనే ఆడవాళ్లను సమానంగా చూడరు. ఆఫీసులు,కాలేజీలు, రాజకీయాల్లో ఎక్కడై నా అంతే. అందుకే కలాలెత్తాల్సి వచ్చింది. పురుషాధిక్యాన్ని విమర్శిస్తుంది స్త్రీవాదం. పురుష సమాజాన్ని కాదు. ఇది జెండర్‌డిస్క్రిమినేషన్‌కు నిరసన అంతే. 'రెండు కండ్లనుంచి చూపులు సూదుల్లా వచ్చి/ మాంసపు ముద్దలపై విచ్చలవిడిగా తిరుగు తుంటా యి/ కనిపించినప్పుడల్లా కంపరం పుట్టేలా/ ఒంటి మీద చూపులు చెదల్లా పాకుతుంటాయి' (చూపులు), జయప్రభ ఎప్పుడో రాసిన ఈ కవితను ఇక్కడ తప్పనిసరి గుర్తు చేసుకోవాలి. స్త్రీవాదం ఎందుకు అవసరం అంటే ఇదిగో ఇందుకు! ఈ పంక్తుల్లోని భావాన్ని విడమరిచి చెప్పకున్నా తెలిసిపోతుంది. అందుకే, 'ఈ దేశంలోని ఆడఎ'అమ్మా/ కాలేజీలో ఎవడో వెంటపడుతూ/ బంగారం అంటూ పిలుస్తున్నాడే/అని చెప్పాలనుంది కానీ భయం/చెబితేనువ్వెందుకు దిక్కులు చూస్తున్నావని/అమ్మ తిడుతుంది.' (బంగారం) కవిత ఇలా సాగుతుంది. అవకాశం కోసం కాచుక్కూచునే ప్రబుద్ధులున్న లోకం ఇది! విషపాత్కులుంటారు. పసిగట్టాలి,తరిమికొట్టాలి. ఇవే ఆడపిల్లలకు చెప్పాల్సిన పాఠాలు.

'నీ ఇంటికి వెలుపల దీపమయ్యే/ ఆమె మనసే మిటో గుర్తించని అహంతో/ ఓ భ్రమలో ఉన్నావు / నీ మనోదర్పణం లోంచి చూడు/ మనకు మనమే ఆయుధాలం'(చీకటి దీపస్తంభం) అమ్మనైనా, భార్య నైనా మనసుతో చూడాలి కదా. ఇదీ కవయిత్రి భావన! ఇక మరో కవిత 'ఆకాశంలో సగమంటే నమ్మి / అధికారపీఠాల వాటాల వెతుకులాటలో/ అనివార్యంగా తప్పిపోతూనే ఉన్నాను' (తప్పిపోయాను) కవిత సమకాలీన పరిస్థితులకు అద్దం పడ్తున్నది. ఏ దేశచరిత్ర చూసినా ఆడవాళ్లే ఆడవాళ్ళ హక్కుల కోసం పోరాడాల్సి వస్తుంది. మన దేశంలో సంప్రదాయాల, ఆచారాల పేరు చెప్పి ఆడవాళ్లను అణగదొక్కుతున్న వైనాన్ని గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. ఏ కులం తీసుకోండి, ఏ మతం తీసుకోండి. ఆడవాళ్ళ పరిస్థితి అంతా ఒకే తీరు. ఇక సామాజిక కోణంతో చూస్తే అంతులేని విషాదమే స్త్రీల జీవితంలో ! 'రోజ్‌దార్‌లందరి మత్తును విడగొడ్తాయి / ఆమె చేతులు / ఫజర్ నమాజ్ తరువాత / సేద తీరుతారు / ఆమె తప్ప / బేర్‌దార్‌ల కోసం మళ్లీ కదం తొక్కుతాయి ఆమె చేతులు' (నిరామయ సైరన్ ఆమె) ఎంతటి ఆవేదన ఉన్నదీ కవితలో! ఆడవాళ్ల నెలసరి బహిష్టు ఎంతో అవస్థను తెచ్చి పెడ్తుంది. అయినా ఏ పనులూ ఆగవు. అందుకే ఓ కవిత లా ప్రశ్నల నుంచి సలహా కూడా అవుతుంది.

'అప్పుడప్పుడు అరిస్తే అర్థం చేసుకో/ ఎప్పుడైనా గోల చేస్తే / కాస్త గోప్యంగా ఉంచు/ ఒక్కసారి ఆమె నిశ్శబ్దపు ఘోషను విను' (శ్వేత రుధిరం) కవిత్వం కనువిప్పును కలిగించాలి. ఈ సంఘటిత సంకలనం ప్రతి వాక్యం ప్రతిభావం కోట్ల కోట్ల సత్యాల్ని మోసుకొచ్చింది. ఇందులోని కవితా శీర్షికలే కవితామయంగా ఉన్నాయి. మచ్చుకు 'సాధారణ గృహిణి కాదా సర్వోన్నత శక్తి', 'నడుస్తున్న చరిత్ర', 'అలసిన మనసు', 'గాయాలగని', 'మోకరిల్లిన సింహం', 'చైతన్యానికి రెక్కలు మొలవాలి', 'మాక్క ముక్కుపుల్ల గీన్నే పోయింది', 'ఆగామి కాలం ఆమెదే', 'దగాపడ్డ పూవు', 'ఆమె గొంతుకనై', 'నేనెట్లా అపవిత్రనౌతా', 'కొలిమి బంధం','సమాప్త గీతం', 'చిక్కటి రేఖ', 'వెంటిలేటర్ జీవితాలు', 'ఆమె అచ్చంగా ఆమెకే తెల్సు', 'ఆకాశంలో సగం నేను', 'సుమబాలలు స్వయం సిద్ధలుగా' వంటి కవితల పేర్లే ఆలోచనాత్మకంగా ఉన్నాయి. ఇక కవిత్వం ఎంత బాగుంటుందో ఆలోచించవచ్చు. ఎన్నిరకాలుగా స్త్రీలు వేదనలకు గురవుతున్నారో ఈ పేర్లే చెప్తాయి. 'ఆమె గగనంలో విహంగమా', 'ఆమె ఇప్పుడో ఫ్యాషన్ ఐకాన్', 'వదిలేయాల్సి వచ్చిన ఇల్లు','మనకు మనమే ఆయుధాలం', 'అమ్మనై అడుగుతున్నా','మార్నింగ్ సాగా', 'ఇప్పుడున్న కర్తవ్యం', 'లాక్ డౌన్ అమ్మ', 'మగువ అంతర్యుద్ధం', 'జగన్నాథ రథచక్రాలు' ఇలా ఒక్కో శతఘ్ని తప్పుడు ఆలోచన ల్ని చీల్చి చెండాడేలా ఉన్నాయి

పక్షి వాలే గానమొకటి...



ఇంకొంచెం వెలుగులు వస్తే బాగుండు
ఎవరో ఆ తెర తీస్తే బావుణ్ణు
మసకబారిన చంద్రుడు
భూమిని ప్రశ్నిస్తున్నాడు
ఏ కలుగులో ఈ మనుషులని
విఫలులై చూడడం తప్ప
ఏం చేశాం మనం
నిషేధ నిప్పు కణికై ప్రగాఢంగా
దిండు కింద పొగలు లేపుతుంది
ఇంకా అక్కడే నిరీక్షిస్తున్నావా
రెండు పరిచర్యల కాడ
ఎండుటాకుల మైదానంలో
కొంత పూతను కూడా మేలుకొలుపు
నిలబడు కాసేపు వణకక..
వీలున్నప్పుడే జీవించేస్తే
భుజాన భారపు మూట వేసుకోక..
నడుస్తున్న కాలానివే నువ్వు కదా
ఇంకేం చూస్తావు తల లోపలికి
అరచేత్తో అలా తాడించు ఆకాశంలోకి
కొన్ని అరలు తెరుచుకోవచ్చు
కన్న కలలన్నీ ఒక్కో కుండగా పోగుపడుతూ
నీ దేహం మొత్తం నిండి మక్కిపోయాయి
వేడి తగిలి మొలకలెత్తి ముక్కిపోయాయి
అయ్యో గమనించాలి నిజానికి
బూజుపట్టి ఎండిపోయాయో
కానీ మహాశక్తి సంపన్నుడి ప్రయత్నం..
మళ్ళీ మళ్ళీ తెగిన పాటలా
క్రమంగా నిత్యంగా కాకుండా
విడిచి విడిచి ఆ నిడివిలో అప్పుడప్పుడు..
ఆమాత్రం దానికి ఇలా ఉంటే
మరి మొత్తంగా నిరంతరంగా చేసి ఉంటే
ఈ రోజు అది తోటై విరగబూసేది
పక్షులు వాలే గానమయ్యేది
ఒక సారవంతమైన పాఠం అయ్యేది కదా!

## ఎడిటోరియల్

# రైలు ప్రయాణమంటే జనం బెంబేలు

రైలు ప్రయాణం అంటే ప్రజలు ఎంతో ఇష్టపడతారు. ఎక్కువ మంది ప్రయాణం చేసే ప్రయాణ సాధనంగా ఉంటుంది. చిన్న పిల్లలకు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు, పేదలకు, పెద్దలకు అన్ని వర్గాల ప్రజలకు సౌకర్యవంతమైన సురక్షితమైన ప్రయాణ సౌకర్యం. హైదరాబాద్ నగరంలో నాంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్ మూడు పెద్ద రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఇటీవల చర్లపల్లి రైల్వేస్టేషన్‌ను కలుపుకుంటే నాలుగు పెద్ద రైల్వే స్టేషన్‌లు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఉన్నాయని చెప్పవచ్చు. ఈ నాలుగు పెద్ద రైల్వేస్టేషన్‌ల (జంక్షన్ల) నుండి దేశంలోని వివిధ రాష్ట్రాలకు కొన్ని వేల మంది ప్రయాణికులు ప్రతి రోజూ వ్యాపార నిమిత్తం, ఉద్యోగాల నిమిత్తం, విద్య, వైద్యం, విహార, విజ్ఞాన, వినోద తీర్థయాత్రలకు అనేక వేల మంది ప్రయాణికులు రైళ్లలో ప్రయాణం చేసి తమ గమ్యస్థానాలకు రాకపోకలు కొనసాగిస్తున్నారు.ఇటీవల రైళ్లలో ప్రయాణం అంటే భయంకరమైన అనుభవాలు ఎదురవుతున్నాయి. రైళ్ళు శుభ్రంగా ఉండడం లేవు. రైళ్ళలో నీళ్ళు రావడం లేదు. మరుగుదొడ్లు శుభ్రపరచడం లేదు. టికెట్ కౌంటర్లలో టికెట్ ఇచ్చే రైల్వే సిబ్బంది తమ ఇష్టానుసారంగా డబ్బులు తీసుకుంటున్నారు. కాచిగూడ నుండి గద్వాలకు డ్టై ఐదు రూపాయల టికెట్ తీసుకోవాలి. తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ కాచిగూడ నుంచి బయలుదేరి కర్నూలుకు వెళ్తుంది. ఉభయ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి వేలాది మంది ప్రతిరోజూ వేరే వేరే పనుల మీద రాకపోకలు కొనసాగిస్తున్నారు. కాచిగూడ నుండి గద్వాలకు ఒక సారి డ్టైఐదు, మరోసారి తొంబై, ఇంకోసారి వంద రూపాయలు తీసుకుంటున్నారు.ఇదేమిటని అడిగిన ప్రయాణీకులమీద కస్సుబుస్సు అంటున్నారు. తుంగభద్రలో గత కొంతకాలంగా ఎప్పుడు చూసినా నీళ్ళు రావడం లేదు. రైళ్లలో దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణీకులు రిజర్వేషన్లు చేసుకుంటారు. రిజర్వేషన్‌లో లోయర్ బెర్త్, మిడిల్ బెర్త్, అప్పర్ బెర్త్ అని మూడు రకాలుగా ఉంటదనే విషయం మనందరికీ తెలిసిందే. రిజర్వేషన్ల కౌంటర్‌లలో ఉండే రైల్వే సిబ్బంది వృద్ధులకు అప్పర్ బెర్త్ కేటాయిస్తున్నారు. దీని వలన అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. మహిళలకు ముఖ్యంగా చంటిపిల్లల తల్లులకు, వృద్ధులకు లోయర్ బెర్త్ కేటాయించాలి. కాని రైల్వే కౌంటర్లలో ఉన్న సిబ్బందికి చంటి పిల్లల తల్లులు, వృద్ధులు ఉన్నారని ఎంత బ్రతిమలాడిన మిడిల్ బెర్త్, అప్పర్ బెర్త్‌లను మాత్రమే కేటాయిస్తున్నారని ప్రయాణికులు ఆవేదనను, ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. మానవత దృక్పథంతో లోయర్ బెర్త్ కేటాయించాలని ఎంత బ్రతిమలాడిన చెవిటివాడి ముందు శంఖం ఊదిన చందంగా మారింది. తెలంగాణలోని శక్తిపీఠమైన ఆలంపూర్ జోగులాంబ దేవాలయం ఎంతో ప్రసిద్ధి. ప్రతిరోజు ఎంతో మంది భక్తులు జోగులాంబ అమ్మవారి దేవాలయానికి వస్తుంటారు. జోగులాంబ రైల్వేస్టేషన్ పేరు లేకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. ప్రతి రైల్వేస్టేషన్‌లో ఇరువైపుల పెద్ద పెద్ద పేర్లతో కూడిన బోర్డులు కన్పిస్తాయి. జోగులాంబ రైల్వే స్టేషన్‌లో ఎక్కడా జోగులాంబ రైల్వేస్టేషన్ అనే బోర్డు కన్పించదు.జోగులంబ రైల్వేస్టేషన్ దగ్గర రైలు ఆగితే క్రాసింగ్ గురించి ఆగిందేమో అనుకుంటారు.

# విధ్వంసం, జనహననం ఆగేదెన్నడు?



తుర్కియేలో రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య జరిగిన శాంతి చర్చల్లో యుద్ధ విరమణకు సంబంధించి ఎలాంటి పురోగతి కనిపించలేదు. కనీసం కాల్పుల విరమణకు సైతం ఇరుదేశాలు అంగీకరించలేదు. దీనికి కారణం ఉక్రెయిన్ యుద్ధోన్మాదమే కారణమని చెప్పక తప్పదు. మాస్కో, కీవ్‌ల మధ్య ఇస్తాంబుల్‌లో శాంతి చర్చలకు సన్నద్ధమైన సందర్భంలో ఉక్రయిన్ సంయమనం పాటించకుండా ఉక్రోషంతో రష్యాపై వైమానికి దాడులకు తెగబడింది. రష్యా భూభాగంలోకి చొచ్చుకుపోయి, ఆ దేశం లోని ఎయిర్ బేస్‌లపై దాడులు చేసి 40కి పైగా రష్యా యుద్ధ విమానాలను ధ్వంసం చేసి, సైనిక శిక్షణా శిబిరంపై విరుచుకుపడింది.రష్యా ఎయిర్‌బేస్ వ్యవస్థలో సుమారు 30% ధ్వంసం చేశామని ఉక్రెయిన్ ప్రకటించింది. రష్యా కూడా ఉక్రెయిన్‌పై వందలాది డ్రోన్లను ప్రయోగించి భారీ నష్టం కలుగచేసింది. ప్రశాంతమైన వాతావరణంలో శాంతి చర్చలు జరగబోయే తరుణంలో ఈ చర్చలకు విఘాతం కలిగిస్తూ ఉక్రెయిన్ ఎవరూ ఊహించని విధంగా రష్యాపై పెను విధ్వంసాన్ని సాగించింది. యుద్ధం వలన ఏర్పడిన రక్తపాతాన్ని, మారణహోమాన్ని వ్యతిరేకిస్తున్న రష్యా ప్రజానీకం పుతిన్‌కు సంఘీభావం తెలుపుతూ ఉక్రెయిన్‌ను చావు దెబ్బ తీయాలని ఎలుగెత్తి చాటడం గమనార్హం. అత్యంత ఆధునిక టెక్నాలజీ గల రష్యా ఉక్రెయిన్ ఆకస్మిక దాడిని పసిగట్టకపోవడం, పదుల సంఖ్యలో యుద్ధ విమానాలను కోల్పోవడం ఆశ్చర్యకరం.ఉక్రెయిన్ చర్యకు రష్యా ప్రతీకారం తీవ్రంగా ఉండే అవకాశాలున్నాయి. మొదటి నుంచి జెలెన్‌స్కీ మొండి వైఖరిని ప్రదర్శించడ వలనే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధానికి తలపడింది.

రష్యాకు శత్రుదేశాలైన నాటో కూటమిలో ఉక్రెయిన్ చేరాలని తపించడం పెద్ద పొరపాటు. ఇది రష్యా సార్వభౌమత్వానికి పెద్ద సవాల్. అందుకే పుతిన్ ఉక్రెయిన్ చర్యను వ్యతిరేకించి ఉక్రెయిన్ పై యుద్ధానికి తలపడ్డాడు. యుద్ధానికి ముగింపు పలకాలనే లక్ష్యంతో ఇస్తాంబుల్‌లో శాంతి చర్చలు జరగడానికి ముందు జెలెన్‌స్కీ రష్యాపై దాడులకు తెగబడడం సముచితం కాదు. అణ్వాయుధాలతో దాడికి సైతం రష్యా సిద్ధంగా ఉంది. అతి పెద్ద అణ్వస్త్ర దేశం రష్యా వద్ద 5 వేలకు పైగా అణ్వాయుధాలు, 1700లకు పైగా క్షిపణులున్నాయి.ఉక్రెయిన్ కు ఎలాంటి ఆయుధ, ఆర్థిక సహాయం చేయబోనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో ఉక్రెయిన్ పతనం తప్పదని, ప్రపంచమంతా భావిస్తున్న తరుణంలో ఇంత భీకరంగా ఉక్రెయిన్ రష్యాపై తిరగబడుతుందని ఎవరూ ఊహించలేదు. అమెరికా, ఉక్రెయిన్‌ల మధ్య కేవలం ఉక్రెయిన్ ఖనిజ సంపదను దోచుకోవడానికి మాత్రమే ఒప్పందం కుదిరింది. యుద్ధానంతరం ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి అమెరికా సహకరిస్తుందని ఆ ఒప్పందంలో ఉంది. ఉక్రెయిన్ భద్రత విషయంలో అమెరికా వైఖరి ప్రస్ఫుటం కాలేదు. వైట్ హౌస్‌లో ట్రంప్, జెలెన్ స్కీల సంభాషణల్లో చోటుచేసుకున్న సందిగ్ధత వలన ఉక్రెయిన్ రష్యాల మధ్య శాంతి ఒప్పందం కుదరకపోగా, ఇరుదేశాల మధ్య యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. తాను అధికారంలోకి వస్తే యుద్ధాన్ని ఆపుతానని శాంతి దూత తరహాలో మాట్లాడిన ట్రంప్ ఇటీవల ఉక్రెయిన్- ,రష్యాల మధ్య జరిగిన బీభత్సమైన దాడుల గురించి మాట్లాడితే బాగుంటుంది. ఇస్తాంబుల్‌లో జరిగిన శాంతి చర్చలు ఫలించలేదు. ఉక్రెయిన్- రష్యాల మధ్య కాల్పుల విరమణ జరగలేదు. కేవలం యుద్ధ ఖైదీల మార్పిడి కోసమే ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది.గత మూడు సంవత్సరాలకుపైగా సాగుతున్న యుద్ధంవలన ఇరు దేశాలు తీవ్రంగా నష్టపోయాయి. పుతిన్, జెలెన్‌స్కీల అహంభావం ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం వైపు నెడుతున్నది. భారీ విధ్వంసకరమైన ఆయుధాలతో వినాశనాన్ని చవిచూస్తున్న ఇరుదేశాల ప్రజల పరిస్థితి ఎవరికీ పట్టడంలేదు. ఎన్నికలు జరపకుండా యుద్ధం పేరుతో జెలెన్‌స్కీ తన అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూడడం బాధాకరం. నాటో కూటమిలో చేరాలని జెలెన్‌స్కీ ఆరాటపడడం రష్యా మనుగడకు ఇబ్బందికరమని తెలిసినా, తన మొండి వైఖరిని విడనాడకపోవడం ఆశ్చర్యకరం.

యుద్ధాన్ని నిలువరిస్తానని వాగ్దానం చేసిన ట్రంప్ పూటకో మాట మార్చే ఫక్తు వ్యాపార వేత్తలా మారిపోయాడు. ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవిలో కొనసాగడం వలన ప్రపంచానికి ఎలాంటి మేలు ఒనగూరేలా లేదు. ఒక వైపు ఉక్రెయిన్‌లోని రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ట్రంప్ ఆరాటపడుతుంటే, మరోవైపు ఉక్రెయిన్‌లోని మైనింగ్ ప్రాంతాన్ని, ఆర్థిక వనరులను తన వశం చేసుకోవాలని పుతిన్ ఆరాటపడుతున్నాడు. 43 లక్షల కోట్ల రూపాయల విలువైన అరుదైన టైటానియం, లిథియం, యురేనియం, గ్రాఫైట్ వంటి అపారమైన భూగర్భ ఖనిజ సంపదను కొల్లగొట్టడానికి అమెరికా చేసిన ప్రయత్నాల్లో జెలెన్‌స్కీ ఒక పావులా మారిపోయాడు. మూడేళ్లుగా ఉక్రెయిన్‌కు అందించిన యుద్ధ సహాయానికి బదులుగా ఉక్రెయిన్ ఖనిజ సంపద అమెరికా వశం కానున్నది.అమెరికా ఉక్రెయిన్ల మధ్య కుదిరిన మినరల్ వెల్త్ డీల్ ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి దోహదం చేస్తుందనే వాదనలో నిజమెంత? అఫ్ఘానిస్తాన్‌లో అనుసరించిన విధానమే ఉక్రెయిన్‌కు అమెరికా వర్తింపచేస్తుందా? అఫ్ఘానిస్తాన్‌లో తాలిబాన్లను ఎదిరించి, అక్కడ విద్య, రక్షణ, ఉపాధి రంగాలకు ప్రోత్సాహమిచ్చిన అమెరికా అర్ధాంతరంగా అఫ్ఘన్‌ను వదలిపెట్టి పోయింది.వేలాది మంది సైన్యాన్ని కోల్పోయి, లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన అమెరికా, ఉక్రెయిన్ విషయంలో కూడా ఇదే విధంగా తలదూర్చి ఆర్థికంగా తీవ్రసంక్షోభానికి గురైనది. అమెరికా అహంభావం ఆ దేశ ఆర్థిక దివాళాకు దారితీసింది. ఆర్థికంగా నష్టపోయిన అమెరికా ప్రస్తుతం ట్రంప్ సారథ్యంలో వ్యాపార దృక్పథానికి తెరతీసింది.

భారత్‌తోసహా ఇతర దేశాలను తన వ్యాపార చట్రంలో ఇరికించి లబ్ధిపొందాలని ప్రయత్నాలు చేస్తున్నది. ఉక్రెయిన్ యుద్ధం అమెరికాకు ప్రయోజనకారిగా మారింది. జెలెన్‌స్కీ తప్పిదాలు అమెరికా వ్యాపారానికి ఆయాచిత వరంగా మారాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో పుతిన్‌ను ఒప్పించి, ఉక్రెయిన్- రష్యా మధ్య యుద్ధానికి అమెరికా ముగింపు పలుకుతుందా? రష్యా అందుకు అంగీకరిస్తుందా? రష్యాకు ఏ మాత్రం సరితూగని ఉక్రెయిన్ ఇంత భారీ స్థాయిలో సంవత్సరాల తరబడి యుద్ధం చేయడం వెనుక అమెరికా ప్రోద్బలముంది.అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, నాటో మిత్ర దేశాలతో కలిసి రష్యాపై యుద్ధానికి ఉక్రెయిన్‌ను పురిగొల్పడం, ట్రంప్ అధికారంలోకి వచ్చాక జెలెన్‌స్కీని బెదిరించి, యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నించి విఫలంకావడం విదితమే. పుతిన్‌తో ట్రంప్‌కు గల రహస్య స్నేహం వలన ఉక్రెయిన్‌కు నష్టం జరుగుతుందని ఊహించిన జెలెన్‌స్కీ అమెరికాతో వాదనకు దిగడంతో రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదరలేదు. ఇరుదేశాల మధ్య కొంతకాలం కాల్పుల విరమణ జరిగినా మరలా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం ఆశ్చర్యకరం. ట్రంప్ మధ్య వర్తిత్వానికి రష్యా కూడా సంసిద్ధంగా లేదు. అందుకే ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నట్టుగా భావించడంలో తప్పు లేదు. రష్యా ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ఇలాగే కొనసాగితే ఇరుదేశాలే కాకుండా ప్రపంచ దేశాలన్నీ మరింత ఆర్థిక మాంద్యంలోకి నెట్టబడతాయి. ఇరుదేశాల అహంకారపూరిత వైఖరి అణుయుద్ధానికి, మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీసే అవకాశాలను తోసిపుచ్చలేం.

# వైపరీత్యాల సుడిలో ఈశాన్య రాష్ట్రాలు



సాధారణంగా జూన్ 1 నాటికి కేరళలో నైరుతి పవనాలు ప్రవేశిస్తాయని, జూన్ 5 నాటికి ఈశాన్య రాష్ట్రాలకు చేరుకుంటాయని అనుకున్నారు. కానీ కేరళలో రుతుపవనాలు ముందుగానే ప్రవేశించాయి. రైతులంతా నైరుతికి స్వాగతం పలికారు. కానీ కేరళ నుంచి రుతుపవనాలు ఉధృతంగా ప్రవేశించి తదుపరి ఉత్తర దిశగా పయనించి అపార విధ్వంసాన్ని సృష్టించాయి. రుతుపవనాల్లో ఇది అరేబియా సముద్ర విభాగం. కేరళలో ప్రారంభమైన ఒకటి రెండు రోజుల తరువాత కొన్ని సార్లు ఏకకాలంలో బంగాళాఖాతం విభాగం రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో తరచుగా ప్రవేశించడం జరుగుతుంది.అయితే ఈ తూర్పు ప్రారంభం వరదలకు, కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతోంది. సాధారణంగా జూన్‌లో వర్షపాతం ఎక్కువగా ఉంటుందని అనుకుంటారే తప్ప వరదల బీభత్సం ముంచుకొస్తుందని అనుకోరు. వాతావరణ విభాగం కూడా సాధారణం కన్నా తక్కువగానే వర్షపాతం ఈశాన్య రాష్ట్రాల్లో ఉంటుందని అంచనా వేసింది. కానీ రుతుపవనాల ప్రాథమిక స్థాయి దేశంలోని మిగతా రాష్ట్రాల కన్నా ఈశాన్య రాష్ట్రాల్లోనే ఎక్కువగా కనిపించింది. ఎందుకు ఈ విధంగా జరుగుతోంది? ఏడాది పొడుగునా నీటికి కరువై, ఒక్కసారి ఈ విధంగా కుంభవృష్టి కురుస్తుండడం ఒక సవాలుగా మారింది. అయితే అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో కూడా ఈశాన్య రాష్ట్రాల్లో చిన్నపాటి రుతుపవనాల వంటి వాతావరణం కనిపించింది. ఏడాది పొడుగునా ఈశాన్య రాష్ట్రాల దుర్బలత్వాన్ని అంచనా వేసి ఒక ప్రణాళికను రూపొందించడం అవసరం. చారిత్రకంగా దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి అంతగా జరగలేదు.భౌగోళిక పరిస్థితులు ఒక సవాలుగా నిలవడం ఒక కారణం. బాధిత రాష్ట్రాలనన్నిటినీ కలుపుకుని కేంద్రం క్రమబద్ధమైన సమీక్ష నిర్వహించాలి. ఏటేటా వరదలు, కొండచరియలు విరిగిపడడం వంటి వైపరీత్యాలతో అపార ప్రాణనష్టం జరగకుండా, అలాగే విధ్వంసం సంభవించకుండా నివారించడానికి స్థిరమైన దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించడం తప్పనిసరి. నైరుతి పవనాల ప్రభావంతో గత వారం రోజులుగా ఈశాన్య రాష్ట్రాల్లో కుండపోతగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సిక్కి, అసోం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయల్లో కుంభవృష్టి కారణంగా ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఇళ్లు కూలుతున్నాయి. ఈ బీభత్సానికి ఈశాన్య రాష్ట్రాల్లో దాదాపు 34 మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు.అసోంలో 10 ప్రధాన నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. 19 జిల్లాల్లోని మూడు లక్షల మంది వరదలకు బాధితులయ్యారు. త్రిపురలో అనేక జిల్లాలు భారీ వర్షాలతో దెబ్బతింటున్నాయి. ఉత్తర సిక్కింలో కొండచరియలు విరిగిపడడంతో 1500 మంది టూరిస్టులు ఇరుక్కున్నారు. మూడేళ్ల క్రితం భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాల్లో 125 మంది వరకు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కొండచరియల ప్రమాదాలపై 2020 లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనం నిర్వహించింది. దేశం లోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్‌లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతా లు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు, ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా అధ్యయనం గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఒక ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనులు ఇవన్నీ కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని అధ్యయనం హెచ్చరించింది. అలాగే కొండచరియలు విరిగిపడడానికి 51 శాతం అనువైన ప్రాంతం ఉత్తరాఖండ్ అని వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. ప్రపంచంలోనే భూకంపాలు సంభవించే ఆరో ప్రాంతంగా ఈశాన్య ప్రాంతం ఉంటోంది.ఈ ప్రాంతాల్లో ఆరు నెలలపాటు భారీగా వర్షాలు కురుస్తుంటాయి. ఈ నేపథ్యంలో కొండచరియల ముప్పు తప్పించడానికి నిర్మాణాత్మక ఇంజినీరింగ్ పనులు చేపట్టడం అవసరమని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూచిస్తోంది. నేల స్వభావం పరిశీలించకుండా, పోడు వ్యవసాయం వంటివి నివారించకుండా కొండచరియల ముప్పును తప్పించే మార్గాలు అన్వేషించకుండా ఎలాంటి అభివృద్ధి నిర్మాణాలు చేపట్టినా, ప్రమాదమేనని భౌగోళిక సాంకేతిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణాలతో అత్యధిక సంఖ్యలో చెట్లను కూల్చివేస్తున్నారు. 2015 నుంచి 2018 మధ్య కాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు. కొండలను తొలిచి సొరంగాలు నిర్మిస్తున్నారు. దీంతో నేల దృఢత్వం దెబ్బతిని కొండచరియలు విరిగిపడుతున్నాయి.ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు కొన్ని వేల మంది ప్రాణాలు మట్టిలో మట్టై పోయినప్పుడు లబోదిబోమనడం, నష్టం ఎంతవరకు జరిగిందో సమీక్షించడం తప్ప ఈ విధ్వంసానికి దారి తీసే కారణాలేమిటో, వాటిని ఎలా నివారించగలమో అన్న దిశలో ప్రభుత్వాలు ప్రయత్నించడం లేదు. ప్రకృతి పరంగా కొన్ని ప్రమాదాలు జరుగుతుండగా, మానవ బాధ్యతారాహిత్య చర్యల వల్ల అంతకన్నా ఎక్కువగానే నష్టం జరుగుతోంది. వీటిని అడ్డుకోవడానికి సరైన ప్రణాళికలు అమలు కావడం లేదు. ఈశాన్య రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాభాకు తగినట్టు మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగకపోవడం ప్రధాన లోపం. సౌకర్యాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య నెలకొన్న సంక్లిష్టతపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రాల్లో శాస్త్రీయ విశ్లేషణ అనుసరించి నిర్మాణాలు చేపట్టడం అవసరం.